కలం నిఘా

https://epaper.kalamnigha.in

WWW.KALAMNIGHA.COM

హైదరాబాద్: బుధవారం 22, ఫిబ్రవరి 2024

తెలుగు దినపత్రిక

సంపుటి: 13, సంచిక: 323, పేజీలు: 8, వెల: 4

Published From: Hyderabad, Karimnagar, Nizambad, Warangal, Vijayawada, Tirupathi, Kurnool, Vishakapatnam











## రాజ్యసభకు సోనియా నడ్డా ఏకగ్రీవం

**పలు రాష్ట్రాలలో అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నికలు**

న్యూఢిల్లీ ఫిబ్రవరి 20(నిఘా న్యూస్) రాజ్యసభఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా సోనియా గాంధీ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నడ్డా గుజరాత్ నుంచి రాజ్యసభకు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతో పాటు గుజరాత్ రాష్ట్రం నుంచి బీజేపీ అభ్యర్థులుగా రాజ్యసభ రేసులో ఉన్న గోవింద్ ధోలకియా, డాక్టర్ జస్వంత్‌సిన్హ్ సలామ్‌సిన్హ్ పార్మార్,

మిగతా 2లో..

# మేడారం జాతరకు సర్వం సిద్ధం

**నేటి నుండి నాలుగు రోజులపాటు వనదేవతల జన జాతర**

**తెలంగాణలో మహా కుంభ మేళాగా ప్రసిద్ధి**

- మేడారంలో భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు
- జాతర కోసం 105 కోట్ల నిధులు
- జిల్లాలో నేటి నుండి నాలుగు రోజుల పాటు సెలవులు
- భక్తుల కోసం ఆర్టీసీ విస్తృత ఏర్పాట్లు
- ఉచిత బస్సు ప్రయాణంతో పెరగనున్న భక్తుల సంఖ్య
- ఇప్పటికే 60 లక్షల మంది భక్తుల సందర్శన
- మరో రెండు కోట్ల మంది దర్శనం చేసుకుంటారని అంచనా

మేడారం ఫిబ్రవరి 20(నిఘా న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరను గిరిజన సాంప్రదాయాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లలో పూర్తి చేసింది. నేటి నుండి నాలుగు రోజులపాటు జరగనున్న జాతరలో లక్షలాదిమంది హాజరవుతారు. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు జరగద్దనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి 105 కోట్ల నిధులను మంజూరు చేశారు. తెలంగాణలో మహా కుంభమేళగ ప్రసిద్ధి గాంచిన అతి పెద్ద గిరిజన జాతర రెండేళ్లకొకసారి మాఘ మాసంలో నాలుగు రోజుల పాటు జరుగుతుంది. ఈ జాతరకు రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు తండోపతండాలాగు తరలి వస్తారు. ప్రతి ఏడాది భక్తుల తాకిడి పెరుగుతూనే వుంది. ఇప్పటికే 58 లక్షలకు పైగా భక్తులు తల్లులను దర్శించుకున్నారు. ఈ ఏడాది సుమారు రెండు కోటి లక్షల మంది తల్లులను దర్శించుకొనున్నట్లు ప్రాథమిక అంచనా వేశారు. భక్తుల తాకిడికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్నీ ఏర్పాట్లు చేసింది. మేడారంలో తాత్కాలిక ఏర్పాట్లతో పాటు ఈ ఏడాది శాశ్వత ఏర్పాట్ల పైనే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే భక్తులకు వివిధ శాఖల ద్వారా నివాసానికి ఉన్న షెడ్లు తో పాటు అదనంగా షెడ్ల నిర్మాణం చేశారు. వరంగల్ నుండి మేడారం మార్గంలో మూడు

మిగతా 2లో..





**నేడు కీలక ఘట్టం ఆవిష్కృతం**

**పగిడిద్ద రాజు పూజరుల విడిది కేంద్రం ప్రారంభం మంత్రి దనసరి అనసూయ సీతక్క**



## కాంగ్రెస్ ను కలిసేందుకే ఢిల్లీ వెళుతున్న కేసీఆర్!

**బిజెపి విజయ సంకల్ప యాత్ర ప్రారంభం**
**కృష్ణానది ఒడ్డున కిషన్ రెడ్డి పూజలు**
**ఎవరితోనూ పొత్తు ఉండదని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి**

నారాయణపేట,ఫిబ్రవరి20(నిఘా న్యూస్) పార్లమెంటు ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎన్నికల రణభేరి మోగిస్తోంది. మరోవైపు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలో 14 శాతం ఓట్లు, 8 అసెంబ్లీ సీట్లు సాధించి జోష్ మీదున్న బీజేపీ కూడా ఎన్నికల సమర సన్నాహాలు చేస్తోంది.తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా చేపట్టిన భాజపా విజయ సంకల్ప యాత్రలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్రంలోని అత్యధిక లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నారాయణపేట జిల్లా కృష్ణాలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ యాత్రను ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మక్తల్‌లో కృష్ణా నది వద్ద కృష్ణమ్మ విగ్రహానికి పూజలు చేసి బీజేపీ విజయ సంకల్ప యాత్రను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు డీకే అరుణ, ఏపీ జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి సమ్మక్క, సారక్క గిరిజన యూనివర్సిటీకి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. పదేళ్ళలో కేంద్రం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను యాత్రల్లో ప్రజలకు వివరిస్తామని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదు. కాంగ్రెస్ చేయబోయేది ఏమీ లేదు. బీజేపీపై

మిగతా 2లో..



## జగత్ కిలాడి అరెస్టు

- జగజ్యోతి ఇంట్లో 65 లక్షల నగదు స్వాధీనం
- నాలుగు కిలోల బంగారు ఆభరణాల గుర్తింపు
- జైలుకు తరలించిన అధికారులు
- సోదాలు కొనసాగుతున్నాయని ఎసిబి వెల్లడి

హైదరాబాద్ ఫిబ్రవరి 20(నిఘా న్యూస్) మాసబ్‌ట్యాంక్‌లోని ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా పని చేస్తున్న జగ జ్యోతిని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆమెను కోర్టులో ప్రవేశపెట్టారు. జగజ్యోతి రూ.84 వేల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు సోమవారం దొరికిపోయిన సంగతి తెలిసిందే. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ జగజ్యోతి ఇంట్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇంట్లో ఎక్కడ పడితే అక్కడ నగదు ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. అలా మొత్తం ఆమె ఇంట్లో రూ.65 లక్షల నగదుతో పాటు 4 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లుగా అధికారులు తెలిపారు. జ్యోతి ఇంట్లో ఇంకా సోదాలు కొనసాగుతున్నట్లు అధికారులు చెప్పారు. మాసబ్‌ట్యాంక్‌లోని ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ ఆఫీస్‌లో జగజ్యోతి ఇంచార్జి సూపరింటెండెంట్ గా పని చేస్తున్నారు. ఓ బిల్డింగ్ కాంట్రాక్టర్ నుంచి రూ.84 వేలు లంచం తీసుకుంటూ సోమవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. ఆమె లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అనంతరం పక్కా ప్రణాళికతో డబ్బు తీసుకుంటుండగా ఆమెను అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. అధికారులు పట్టుకున్న అనంతరం ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆమె కార్యాలయంతో పాటు ఇంట్లోనూ సోదాలు నిర్వహించారు. కొద్ది రోజుల క్రితమే నల్గొండ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన సంగతి తెలిసిందే. ఔషధాల టెండర్ కోసం వెంకన్న అనే వ్యాపారి నుంచి సూపరింటెండెంట్ లచ్చు నాయక్ డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా

## రూ.8,437 కోట్ల జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్

**వాడీవేడిగా రెండోరోజు సమావేశాలు**

- అధికారుల తీరుపై మండిపడ్డ కార్పోరేటర్లు
- నగరాభివృద్ధికి ప్రాపర్టీ టాక్స్ ముఖ్యం
- జీహెచ్ఎంసీకి అదే ప్రధాన ఆదాయ వనరు
- టాక్స్ వసూళ్లలో కొన్ని సమస్యలు
- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్

హైదరాబాద్,ఫిబ్రవరి20(నిఘా న్యూస్): ఆర్థిక సంవత్సరం 2024 `25కి సంబంధించిన బడ్జెట్‌ను జీహెచ్ఎంసీ మేయర్ విజయ లక్ష్మి ప్రవేశపెట్టారు. రూ.8,437 కోట్ల వార్షిక బడ్జెట్‌ను జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో ఆమె సమర్పించారు. సాధారణ బడ్జెట్ రూ.7937 కోట్లు కాగా డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు ఆమె వివరించారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో బడ్జెట్‌పై చర్చ జరిగింది. జీహెచ్ఎంసీ బడ్జెట్ లెక్కలో స్పష్టత కనిపించడం లేదని ఎంఐఎం ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ విమర్శించారు. రూ.3,646 కోట్లు ఆదాయం చూపిస్తున్నారు. ఇందులో అన్ని ఖర్చులు కలిపి రూ.3,500 కోట్లు అవుతుంది. అన్ని ఖర్చులు పోగా మిగిలిన రూ.450 కోట్ల నిధులతో మాత్రమే జీహెచ్ఎంసీ నడుస్తుందా?' అని ప్రశ్నించారు. జీహెచ్ఎంసీలో ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువగా ఉన్నాయని, రూ.3 వేల కోట్లు జీహెచ్ఎంసీకి ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించాలని డిమాండ్ ఉన్నా రూ.1100 కోట్లు మాత్రమే తక్కువ పెట్టారు. జీహెచ్ఎంసీలో అదనపు ఖర్చుల కోసం ఆదాయ మార్గాలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ రూ.128 కోట్లు మాత్రమే లోన్స్ రూపంతో తెచ్చే పరిస్థితి ఉందని లెక్కలు చెప్తున్నాయని మ్మెల్యే మాజీద్ హుస్సేన్ ప్రస్తావించారు. జీహెచ్ఎంసీ బడ్జెట్ పుస్తకం అనేది

మిగతా 2లో..





## చండీఘడ్ మేయర్ ఎన్నిక రద్దు

- సుప్రీంలో బిజెపికి చెంపదెబ్బ
- ఆప్ అభ్యర్థిని విజేతగా ప్రకటించి ధర్మాసనం
- రిటర్నింగ్ అధికారి తీరుపై ఆగ్రహం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 20(నిఘా న్యూస్) చండీగఢ్ మేయర్ ఎన్నిక చెల్లదంటూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడిరచింది. ఈ మేరకు చండీగఢ్ మేయర్ ఎన్నిక ఫలితాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఆప్ అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. రిటర్నింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసేందుకు ఉద్దేశ పూర్వంగా

## వికసిత కాశ్మీర్ కల సాకారం


- అడ్డుగోడగా నిలిచిన ఆర్టికల్ 370
- దశాబ్దాలుగా వారసత్వ రాజకీయాల్లో మగ్గిన కాశ్మీర్
- ఆర్టికల్ 370 అడ్డుగోడ తొలగడంతో అభివృద్ధి
- ప్రధాని నరేంద్ర మోదీ

జమ్మూ ఫిబ్రవరి 20(నిఘా న్యూస్) దశాబ్దాల తరబడి వంశపారంపర్య రాజకీయాల భారాన్ని జమ్మూకశ్మీర్ భరించాల్సి వచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. ఆ రాజకీయ నేతలు వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించేవారని, అయితే ..ఇప్పుడు అలాంటి పరిస్థితుల నుంచి విముక్తి లభిస్తున్నందుకు సంతోషంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. కొన్నేళ్లుగా జమ్ము కశ్మీర్‌ను ఎవరూ పట్టించుకోలేదని ఇవాళ ఇక్కడి నుంచి అభివృద్ధి పనుల్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మంగళవారం జమ్మూ నుంచి ఐఐటీ, ఐఐఎం, నవోదయ లాంటి విద్యాసంస్థలను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. జమ్ముకశ్మీర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. త్వరలో వికసిత్ కశ్మీర్‌కల సాకారం అవుతుంది. మోదీ గ్యారెంటీ అంటే ఇలా ఉంటుంది అని అన్నారు. అభివృద్ధి చెందిన భారత్ అంటే అభివృద్ధి చెందిన జమ్మూకశ్మీర్ కూడా అని తెలిపారు. గత పదేళ్లలో ఈ ప్రాంతంలో కొత్తగా 50 డిగ్రీ కళాశాలలు ఏర్పాటయ్యాయని వెల్లడిరచారు. అప్పట్లో పాఠశాలలకు నిప్పంటించేవారని, ఇప్పుడు అలంకరిస్తున్నారని అన్నారు. బాలీవుడ్ నటి యామీ గౌతమ్

మిగతా 2లో..

**విభజన హామీలకు కార్యరూపం**

**ఐఐటి హైదరాబాద్ తిరుపతి విశాఖ కేంద్రాలను జాతికి అంకితం జమ్మూ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ**






## బిఆర్ఎస్ తో పొత్తు అన్నోడిని చెప్పుతో కొట్టండి

**తాండూరులో బిజెపి విజయ సంకల్పయాత్ర**
**బిజెపి ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**

తాండూరు ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్) దేశంలో బిజెపి పార్టీ మళ్లీ అధికారంలో వస్తుందని బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ వెల్లడించారు. బిజెపి పార్టీ టిఆర్ఎస్ పార్టీతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తు పెట్టుకుంటారని, ఎవరైనా చెప్పితే చెప్పిన వారికి చెప్పుతో కొట్టాలని ప్రజలకు సూచించారు. బిజెపి

మిగతా 2లో..

# మేడారం జాతరకు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

షెడ్లు ఒక్కోటి 1.65 కోట్లతో నిర్మాణం చేపట్టారు. మేడారంలో తల్లులు గద్దెలకు చేరడానికి ముందు రోజు నుండి తిరిగి వనం లోకి వెళ్లేవరకు భక్తులు నాలుగు రోజుల పాటు గుడారాలు వేసుకొని అమ్మవార్ల సన్నిధిలో ఉండడం ఎప్పటి నుండో వస్తున్న ఆనవాయితీ. ఈ మేరకు గుడారాలతో భక్తులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం, జిల్లా యంత్రంగం ముందు చూపుతో మేడారం లో భక్తులు ఉండేందుకు నివాసానికి ఏర్పాట్లు చేశారు. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయలను గౌరవిస్తూ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టి మహజతరకు సిద్ధంగా ఉంది. జాతర నిర్వహణకు. త్రాగు నీరు, మరుగుదొడ్లు, అదనపు స్నాన ఘట్టాలు, బ్యాటరీ ట్యాప్స్, అంతర్గత రోడ్లు, వైద్యం, వసతి, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, రహదారుల అభివృద్ధి , క్యూలైన్ ఏర్పాటు తదితర అనేక ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో అనేక మార్లు పర్యటించి గత జాతర అనుభవాలను పరిగణనలోకి తీసుకొని లోపాలను సరిదిద్దుకుంటు ఏర్పాట్లను విస్తృత పరిచారు. భక్తులకు సజావు దర్శనమే లక్ష్యంగా జిల్లా, రాష్ట్ర యత్రంగాలు ప్రత్యేక దృష్టి సారించి పక్కా ప్రణాళికతో జాతరకు ముందే అన్ని పనులు పూర్తి చేసి సిద్ధం చేశారు. జాతరకు ముందు ఏర్పాట్లను పంచయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక శ్రద్ద తో పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేస్తూ పనులు పూర్తి చేశారు. ఉన్నతాధికారులు పలుమార్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షించారు. రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, బీసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా మేడారం పర్యటించి పనులను పరిశీలించడం ద్వారా ప్రభుత్వం జాతరకు ఇచ్చిన ప్రాముఖ్యత స్పష్టం అవుతోంది. మొత్తంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా జాతరను విజయవంతం చేసేందుకు అన్నీ శాఖలు సమన్వయం త్నీ పనులు పూర్తి చేశారు. రవాణా వ్యవస్థను నియంత్రించేందుకు యంత్రాంగం వాహనాల పార్కింగ్ స్థలాలను గద్దెల కు దూరంగా ఏర్పాటు చేయడం, రోడ్ల వెడల్పు, నూతన రోడ్లు, మరమ్మత్తులు చేసి ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు చర్యలు తీసుకున్నారు. జాతర మొత్తం లో 300 ఎల్ ఈ డీ స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. జాతర నిర్వహణను పర్యవేక్షించేందుకై 300 సి సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి సెంట్రల్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అందించేందుకు ఆలయ పరిసర ప్రాంతాలను 10 జోన్లు, 38 సెక్టార్లు, 60 సబ్ సెక్టర్లుగా విభజించి సెక్టార్ల వారీగా అధికారులు సిబ్బందిని నియమించారు. సెక్టోరల్ అధికారులకు ఇచ్చిన వాకిటాకీ ద్వారా వివరాలు తెలుసుకుంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూన్నారు. దాదాపు 16 వేల మంది ఉద్యోగులు మేడారం విధులు నిర్వహిస్తున్నారు. భక్తుల రవాణాకు ఆర్టీసీ ద్వారా ఆరు వేలబస్సులను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రెండు కోట్ల 25 లక్షల నిధులు మంజూరి చెసింది. తాత్కాలిక బస్ స్టాండ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాల, టికెట్ బుకింగ్ కౌంటర్లు, లైటింగ్, రైలింగ్, త్రాగు నీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు చేసి రవాణాకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. ఆర్ డబ్ల్యుఎస్ శాఖ ద్వారా 13 కోట్ల 50 లక్షలతో పనులు చేపట్టారు. 17 ఇన్ ఫిల్టరేషన్ వెల్స్ , 495 ప్రాంతాలలో 5000 ట్యాప్స్ ఎర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయం కలగకుండా 40 జనరేటర్లు ఎర్పాటు చేశారు. అదే విదంగా 8400 తాత్కాలిక మరుగుదొడ్లు 500 ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. అలాగే 7 ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేసి త్రాగునీరు అందిస్తున్నారు. మరుగుదొడ్ల ఎప్పటికప్పుడు శుభ్రం చేసేందుకు 300 మంది సిబ్బందిని నియమించారు. జాతరకు లక్షల సంఖ్యలో బక్తులు వస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం ఇక్కడ పెద్ద సవాలు. పారిశుధ్యంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పారిశుధ్య నిర్వహణకు 4 వేల కార్మికులను ఎర్పాటు చెసింది. పారిశుధ్య నిర్వహణకు మేడారంకు అవల డంపింగ్ యార్డులు అదే విదంగా మేడారం పరిసర ప్రాంతాల్లో 300 మిని డంపింగ్ యార్డులు ఏర్పాటు చేశారు. పారిశుధ్య కార్మికులతో గ్దదెల వద్ద, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విదంగా చర్యలు తీసుకుంటున్నారు. మేడారం జాతరలో నిరంతరం విద్యుత్ సరఫరాకు మూడు కోట్లు 97 లక్షలు రూపాయలతో పనులు చేపట్టారు. నుతనంగా 210 ట్రాన్స్ఫార్మర్ల విద్యుత్ శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ అందిస్తుంది. భక్తుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య ఆరోగ్య శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. మేడారం కల్యాణ మండపంలో కోటి రూపాయలతో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి 25 మంది వైద్యులు అలాగే 120 మంది వైద్యాధకారులు, 857 పార మెడికల్ సిబ్బందిని నియమించారు. అదే విధంగా మేడారం పరిసర గ్రామాల్లోను 75 వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచారు. అంతే కాకుండా క్యూ లైన్ల వద్ద మినీ క్యాంపులు ఏర్పాటు చేశారు. తాడ్వాయి లో 10 పడకలు, పస్ర లో 5 పడకల ఆసుపత్రుల తోపాటు 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేశారు. ఈ జాతరలో ప్రత్యేకంగా 30 మొబైల్ అంబులెన్స్ లను ఎర్పాటు చేశారు. మేడారం లో శాంతి బద్రతల పరిరక్షణకు, జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 12 వేల పోలీస్ సిబ్బందితో 300 సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో జాతర పరిసర ప్రాంతాల్లో 33 పార్కింగ్ స్థలాలను ఎర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# కాంగ్రెస్ ను కలిసేందుకే ఢిల్లీ వెళుతున్న కేసీఆర్!

మొదటిపేజీ తరువాయి..

ప్రజలకు విశ్వాసం ఉంది. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసి మెజార్టీ ఎంపీ సీట్లు గెలుస్తాం. కంటి వైద్యం కోసమో కాంగ్రెస్ అధిష్టానాన్ని కలవడం కోసమో కేసీఆర్ ఢిల్లీ వెళ్తున్నట్లు ఉంది. బీఆర్ఎస్‌తో మాకు పొత్తు ప్రసక్తే లేదు' అని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఒక్క వరంగల్ తప్ప రాష్ట్రంలోని 17 ఎంపీ నియోజకవర్గాల్లో బీజేపీ విజయసంకల్ప యాత్రలు క్లస్టర్ల వారిగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా ఆయన శంఖారావం పూరించారు. ఆ పార్టీ రాష్ట్రాన్ని ఐదు క్లస్టర్లుగా విభ జించి యాత్రలను కొనసాగించనుంది. 17 పార్లమెంటు నియోజకవర్గాలు, 114 అసెంబ్లీ సెగ్మెంట్లలో 5,500 కి.మీ మేర యాత్రలు నిర్వహించనున్నారు. 106 సమావేశాలు, 102 రోడ్ షోలు ఇతర కార్యక్రమాలు ఉంటాయి. మార్చి 2న ఇవి ముగియనున్నాయి. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు కాంగ్రెస్ కుంభకోణాలు, భారాస ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తామని భాజపా నేతలు తెలిపారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ నినాదాలు మిన్నంటాయి. మోదీ నినాదాలు కూడా మిన్నంటాయి. ఇదిలావుంటే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు ఉండదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. ఈ కీలక సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుని పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తాయంటూ కొద్ది రోజులుగా ఓ ప్రచారం జోరుగా జరుగుతోంది. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఈ పొత్తు ప్రచారానికి ఎంత గట్టిగా బ్రేకులు వేయాలని చూస్తున్నా అది ఆగడం లేదు. రెండు పార్టీలు ఈ వార్తలను కొట్టి పారేస్తున్నప్పటికీ అది ఇప్పటికే జనంలోకి బలంగా వెళ్లిపోయింది. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనన్న ప్రచారం, నినాదం ఆ రెండు పార్టీలను బాగా దెబ్బ తీసింది. ఇప్పుడు ఏకంగా పొత్తు వరకు ప్రచారం వెళ్లిపోవడంతో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో డ్యామేజ్ మరింత ఎక్కువగా ఉంటుందని బీఆర్ఎస్, బీజేపీ భయపడుతున్నాయి. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని బీజేపీ చాలా బలంగా చెబుతోంది. ఈ పొత్తుల ప్రచారానికి ఎలాగైనా ఫుల్‌స్టాప్ పెట్టాలని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తు వార్తలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇదంతా కుట్రపూరిత ప్రచారం అంటూ ఆయన ఆరోపించారు.

# చండీఘడ్ మేయర్ ఎన్నిక రద్దు

మొదటిపేజీ తరువాయి..

వ్యవహరించారని స్పష్టంగా తెలుస్తోందని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆ ఎన్నికలో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన కోర్టు. ఆ ఎన్నిక చెల్లుబాటు కాదని వ్యాఖ్యానించింది. రిటర్నింగ్ అధికా రి అనిల్ మసీప్ వ్యవహరించిన తీరుపై తీవ్రంగా స్పం దించింది. జనవరి 30న నిర్వహించిన చండీగఢ్ మేయర్ ఎన్నికలో తగినంత సంఖ్యా బలం(16) లేక పోయినా భాజపా మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్ అనూహ్య విజయం సాధించారు. మెజారిటీకి అవసరమైన కౌన్సిలర్ల బలం(20) ఉన్నప్పటికీ ఆప్`కాంగ్రెస్ కూటమి అభ్యర్థి కుల్దీప్ కుమార్ ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో పట్టపగలే మోసం జరిగిందని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. ఎన్నికల అధికారి బ్యాలెట్ పత్రాలపై పెన్నుతో ఏదో రాసి, వాటిలో కొన్నింటిని చెల్లకుండా చేశారని కాంగ్రెస్, ఆప్‌లు ఆరోపించాయి. ఆప్ కౌన్సిలర్ వేసిన పిటిషన్‌ను విచారించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి కొట్టివేత గుర్తు పెట్టిన బ్యాలెట్ పేపర్లను పరిశీలించింది. 'ఈ బ్యాలెట్ పత్రాలు పాడైపోయినవని మీరు చెప్పారు. అది ఎక్కడో చూపించగలరా. అంటూ మసీప్‌ను ప్రశ్నించింది. అవి ఆప్ అభ్యర్థి పేరిట వచ్చాయి. వీడియోలో కనిపిస్తున్నట్లు వాటిపై ఈ అధికారి గీతగీశారని వెల్లడిరచిన సీజేఐ.. ఆ పేపర్లను కోర్టులోని ఇరుపక్షాల న్యాయవాదులకు చూపించారు. అలాగే లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన వీడియోను మరోసారి వీక్షించారు. మాసిప్ చర్యలపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సీజేఐ.. లెక్కింపు వీడియోను మరోసారి ప్లే చేయమన్నారు. 'అందరినీ ఈ వీడియో చూడనివ్వండి. జీవితంలో వినోదం మంచిదే. అయితే కౌంటింగ్ వీడియో మొత్తం వేయాల్సిన పనిలేదు. అంతా వేస్తే.. సాయంత్రం 5.45 గంటల వరకు ఇక్కడే ఉంటాం' అని సరదాగా మాట్లాడారు. ఎనిమిది చెల్లిన ఓట్లు ఉన్నాయని, కాబట్టి మళ్లీ లెక్కించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఓట్ ట్యాంపరింగ్ ఆరోపణలపై మంగళవారం విచారణ జరిపిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. జనవరి 30న చండీగఢ్ మేయర్ ఎన్నికలు జరిగాయి. కార్పొరేషన్‌లో 35 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో ఆప్`కాంగ్రెస్ కూటమికి 20, బీజేపీకి 14, ఎస్ఏడీకి ఒక కౌన్సిలర్ ఉన్నారు. మేయర్ ఓటింగ్ సందర్భంగా ఆప్`కాంగ్రెస్ కూటమికి చెందిన 8 మంది కౌన్సిలర్ల ఓట్లను చెల్లనివిగా ఆర్వో అనిల్ ప్రకటించారు. బీజేపీ మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్‌ను విజేతగా ప్రకటించారు. బ్యాలెట్ పేపర్లపై రిటర్నింగ్ అధికారి అనిల్ ఎక్స్ మార్క్ పెడుతున్నట్లు అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజీలో రికార్డ్ అయింది. ఈ వీడియో బయటకు రావడంతో రాజకీయంగా తీవ్ర కలకలం రేగింది. దీంతో ఆప్ కౌన్సిలర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై మంగళవారం మరోసారి విచారణ జరిపిన ధర్మాసనం అనిల్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉద్దేశ పూర్వకంగానే బ్యాలెట్ పేపర్లను కొట్టివేశారని మండిపడిరది. ఈ క్రమంలో ఆ 8 ఓట్లను కూడా లెక్కలోకి తీసుకుని మరోసారి మొత్తం ఓట్ల లెక్కింపు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది.

# రూ.8,437 కోట్ల జీహెచ్‌ఎంసీ వార్షిక బడ్జెట్

మొదటిపేజీ తరువాయి..

లెక్కల కోసం మాత్రమేనా?. రూ.6 వేల కోట్ల లోన్ బకాయిలు ఉన్నాయి వాటి పరిస్థితి ఏంటి?. అప్పులు, లోన్స్ చూశాక జీహెచ్‌ఎంసీ పటిష్ఠంగా ఉందని ఎలా నమ్మాలి. ఆయా డివిజన్లకు 11వందల కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉందని మ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. నిర్లక్ష్యంగా ఉన్న అధికారుల చర్యలు తీసుకునేందుకు జీహెచ్‌ఎంసీ సిద్ధమైంది. వివరాలు సేకరించాలని మేయర్ విజయలక్ష్మి నిర్ణయం తీసుకున్నారు. ఎక్కువకాలం పనిచేస్తున్న, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వారి లెక్కలు తయారు చేయాలని మేయర్ ఆదేశించారు. లిస్ట్ రెడీ అయ్యాక ప్రభుత్వానికి అందించాలని లేదా ఇతర శాఖలకు పంపాలని జీహెచ్‌ఎంసీ యోచిస్తోంది. మరోవైపు జీహెచ్‌ఎంసీలో పని చేస్తున్న 45 మంది రిటైర్డ్ ఉద్యోగులను తొలగిస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. కార్పొరేటర్లకు, ప్రజాసమస్యలపై రెస్పాన్స్ అవ్వని ఆఫీసర్స్‌ను బదిలీ చేస్తూ ఈ తీర్మానం చేసింది. రెండో రోజు జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశం హాట్‌హాట్‌గా సాగింది. మంగళవారం ఉదయం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన బల్దియా సర్వసభ్య సమావేశం మొదలైంది. ఈ సందర్భంగా సభలో కౌన్సిలర్లు ప్రజా సమస్యలను ఎకరువు పెడుతున్నారు. హైదరాబాద్‌లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని.. కుక్కలు కరిసి జనాల ప్రాణాలు పోతున్నాయని.. అయినా పట్టించుకోరా అంటూ అధికారులను కార్పొరేటర్లు నిలదీశారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ తక్కువ, ఫంక్షన్స్ ఎక్కువ అని కార్పొరేటర్లు చెబుతున్నారు. కార్పొరేటర్లను అధికారులు పట్టించుకోవడం లేదంటూ బీజేపీ కార్పొరేటర్లు ఆగ్ర హం వ్యక్తం చేశారు. అధికారులు కార్పొరేటర్లను కుక్కల కన్నా హీనంగా చూస్తున్నారన్నారు. కనీసం అధికారులు తమ ఫోన్లు కూడా ఎత్తడం లేదని కార్పొరేటర్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు తాము ఏమి సమాధానం చెప్పాలని కార్పొరేటర్లు ప్రశ్నించారు.

### నగరాభివృద్ధికి ప్రాపర్టీ టాక్స్ ముఖ్యం

నగరాభివృద్ధికి ప్రాపర్టీ టాక్స్ అనేది చాలా ముఖ్యమైన అంశమని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. ప్రాపర్టీ టాక్స్ అనేది జీహెచ్‌ఎంసీకి మేజర్ ఆదాయ మార్గమని చెప్పుకొచ్చారు. టాక్స్ వసూళ్లలో కొన్ని సమస్యలు ఉన్నాయని సమిక్షల్లో పరిష్కార మార్గాలను వెతుకుతున్నామన్నారు. జీహెచ్‌ఎంసీ ఆదాయ మార్గాల వేటలో ఆయా పరిస్థితుల్లో మార్పులు చేర్పులు చేర్పుతున్నారని తెలిపారు. రెసిడెంట్స్ నాన్ రెసిడెంట్స్‌పై టాక్స్ వేరువేరు రేట్లు ఉన్నాయన్నారు. రేట్ల మార్పుపై 2017లో ఒకసారి 2019లో జీవోలు విడుదల అయ్యాయన్నారు. డిగ్నిటీ హౌసెస్‌కు డోర్ నంబర్స్ వేసేందుకు యాక్షన్ మొదలయిందన్నారు. ఓయో హాస్టల్‌పై విచారణ చేసి టాక్స్‌పై చర్యలు తీసుకుంటామని చెప్పారు. సెల్ఫ్ అసిస్మెంట్‌పై త్వరలోనే పూర్తి ప్రకటన చేస్తామన్నారు. జీఐఎస్ మ్యాప్‌ను జీహెచ్‌ఎంసీ త్వరలోనే మళ్ళీ గ్రౌండ్ చేస్తామన్నారు. టాక్స్ వసూళ్లలో చట్టం ప్రకారం వెళ్తున్నామని ` నిబంధనలు అతిక్రమిస్తే పెనాల్టీ వేస్తామని స్పష్టం చేశారు. సిటిలో సెల్లార్‌లలో పార్కింగ్‌పై పోలీస్ ` జీహెచ్‌ఎంసీ జాయింట్ సర్వే చేస్తామని వెల్లడిరచారు. పార్కింగ్ కోసం ఉన్న సెల్లార్‌లను ఇతర వాటి కోసం వాడితే కఠినమైన చర్యలు ఉంటాయని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ హెచ్చరించారు. కాగా... ప్రాపర్టీ టాక్స్‌పై కౌన్సిల్‌లో చర్చ జరిగింది. ఫేక్ డాక్యుమెంట్స్ పెట్టి ఇష్టం వచ్చినట్టు పర్మిషన్స్ తీసుకుంటున్నారని బీఆర్ఎస్ కార్పొరేటర్లు తెలిపారు. సెల్ఫ్ అసెస్మెంట్‌పై అనేక అవకతవకలు జరుగుతున్నాయన్నారు. ప్రాపర్టీ టాక్స్‌పై చాలా ఆదాయం తగ్గుతున్నా.. అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రెసిడెన్షియల్‌ను కమర్షియల్‌గా మారుస్తున్నప్పటికీ టాక్స్ కలెక్ట్ చెయ్యకపోవడంతో జీహెచ్‌ఎంసీ ఆదాయం కోల్పోతుందని బీఆర్ఎస్ కార్పొరేటర్లు వెల్లడిరచారు. బీజేపీ కార్పొరేటర్లు మాట్లాడుతూ.. టాక్స్ వసూలు చేస్తున్నాము కానీ ఎంత వరకు వారికి మౌలిక సదుపాయాలు అందిస్తున్నామని ప్రశ్నించారు. జనానికి కనీసం పార్కింగ్ సదుపాయం కల్పించడం లేదన్నారు. హైటెక్ సిటీ, సరూర్‌నగర్‌లో ఒకే లాగా టాక్స్ వసూలు ఎట్లా చేస్తున్నారని నిలదీశారు. టాక్స్‌పై అధికారుల నిర్లక్ష్యంగా వహిస్తున్నారని మండిపడ్డారు. టాక్స్ కలెక్షన్ విభాగంపై క్రెడెబిలిటీ లేదన్నారు. తీసుకునే పర్మిషన్ ఒక్కటి.. అక్కడ నడిపించేది ఒక్కటి అంటూ బీజేపీ కార్పొరేటర్లు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ : జీహెచ్‌ఎంసీ బ్జడెట్ సమావేశాలు వాడీవేడీగా కొనసాగుతున్నాయి. మంగళవారం పన్నుల వసూళ్లపై కౌన్సిల్లో కార్పొరేటర్లు చర్చను లేవనెత్తారు. పన్నుల వసూళ్లపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ వివరణ ఇచ్చారు. చట్టప్రకారమే నగరంలో పన్నులు వసూలు చేస్తున్నామని తెలిపారు.ఓయో వ్యాపారంపై విచారణ చేసి పన్నులు వసూలు చేస్తామని ఆయన తెలిపారు. అలాగే సెల్లార్ పార్కింగ్‌పై పోలీస్, జీహెచ్‌ఎంసీ కలిసి సర్వే చేస్తామన్నారు. కాగా, నిన్నటి సమావేశాల్లో ప్రకటనలపై పూర్తి నివేదిక ఇవ్వాలని కమిషనర్‌కు మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

# విభజన హామీలకు కార్యరూపం

జమ్ము ఫిబ్రవరి 20(నిఘా న్యూస్) దేశంలోని 20 కొత్త కేంద్రీయ విద్యాలయాలు, 13 కొత్త నవోదయ విద్యాలయ భవనాలను ప్రధాని మోదీ ప్రారంభించారు. జమ్ము కశ్మీర్ నుంచి ఇలాంటి కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. విభజన హామీల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం), తిరుపతి జిల్లాలో నెలకొల్పిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), ఐసర్ ప్రాంగణాలను ప్రధాని మోదీ జమ్మూ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా పాల్గొన్నారు. విశాఖ ఐఐఎంకు సంబంధించి 2016 నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తాత్కాలిక క్యాంపస్ నిర్వహిస్తున్నారు. ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ పరిధిలో స్థలం కేటాయించి మొదటి దశ శాశ్వత భవనాలు పూర్తి చేశారు. తిరుపతి జిల్లా ఏర్పేడుకు సమీపంలోని ఐఐటీ, శ్రీనివాసపురంలోని ఐసర్ భవనాలను పూర్తి చేశారు. ఉమ్మడి ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన పేర్కొన్న మేరకు తిరుపతిలోని ఐఐటీ, ఐసర్ తోపాటు విశాఖలో ఐఐఎం వంటి కేంద్ర విద్యా సంస్థలకు సొంత భవనాలు సమకూరాయి. ఇన్నాళ్లు అద్దె భవనాల్లో కొనసాగిన ఈ ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు నేడు సొంత భవనాల్లో కొలువు దీరాయి. ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ గా వీటిని ప్రారంభించారు. శాస్త్ర, సాంకేతిక రంగంలో అద్భుతాలు సృష్టిస్తూ , సరికొత్త ఆవిష్కరణలకు తోడ్పాటు అందిస్తూ విద్యావ్యాప్తికి పునాదులు వేస్తున్న తిరుపతి ఐఐటీ, ఐసర్ సంస్థలు నేడు సొంత భవనాల్లో కొలువుదీరాయి. విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేటాయించిన తిరుపతి ఐఐటీ, ఐసర్ భవనాలు ఇన్నాళ్లు అద్దె భవనాల్లో కొనసాగాయి. తిరుపతి సమీపంలోని ఏర్పాడు సమీపంలో సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఐఐటీ, ఐసర్ భవనాలను నేడు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించారు. 2017లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో తెదేపా ఉన్న సమయంలో జాతీయ విద్యా సంస్థలకు శంకుస్థాపన చేశారు. వీటికి ప్రధాని నరేంద్రమోదీ ఆన్‌లైన్ ద్వారా మంగళవారం జాతికి అంకితం చేశారు. ఏర్పేడుకు సమీపంలోని శ్రీనివాసపురంలోని 255 ఎకరాల విస్తీర్ణంలో ఐసర్ భవనాల నిర్మాణాలు చేపట్టారు. తొలుత తిరుపతికి సమీపంలో తాత్కాలిక తరగతి గదులు నిర్వహిస్తూ వచ్చారు. ప్రస్తుతం రూ.2117 కోట్ల వ్యయంతో ఇక్కడ అత్యాధునికంగా భవనాలు నిర్మించారు. సుమారు 1500 మంది విద్యార్థులు విద్యాభ్యాసం సాగిస్తున్నారు. సాంకేతిక విద్యను విద్యార్థులకు అందుబాటులోనికి తీసుకురావడంతో పాటు స్థానికతకు ఉపాధి అవకాశాలు లక్ష్యంగా ఐఐటీ ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఏర్పేడుకు సమీపంలోని నంది కొండలను ఆనుకుని సుమారు 578 ఎకరాల్లో ఈ భవన నిర్మాణాలను చేపట్టారు. ఇక్కడ 1550 మంది విద్యార్థులు ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పొందుపరిచిన కేంద్ర విద్యాసంస్థల్లో ఒకటి అయిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం శాశ్వత క్యాంపస్‌ను మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. 2015 నుంచి ఐఐఎం విశాఖ కార్యకలాపాలను ఆంధ్రా విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నారు. శాశ్వత భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం విశాఖ శివారు ఆనందపురం, గంభీరం పరిసర ప్రాంతాల్లో 241.50 ఎకరాల్ని ఉచితంగా కేటాయించింది. ఇందులో శాశ్వత భవన నిర్మాణం పూర్తి చేసే పనుల్ని రెండు దశల్లో చేపట్టారు. మొదటి దశలో రూ.472.61 కోట్లతో పనులు పూర్తయ్యాయి. మొత్తం 62,350 చదరపు మీటర్ల విస్తీర్ణంలో బిల్టప్ ఏరియాని అభివృద్ధి చేశారు. అడుగడుగునా అద్భుతమనేలా హరిత భవనం (గ్రీన్ బిల్డింగ్), స్మార్ట్ భవనంగా దీన్ని తీర్చిదిద్దారు. 1,500 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ను నిర్మించారు. దీని ద్వారా సంవత్సరానికి 22.59 లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. హార్వర్డ్ విశ్వవిద్యాలయ నమూనాను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు 'యు' ఆకారంలో కూర్చొనేలా తరగతి గదులు నిర్మించారు. ఇటు తెలంగాణలోని ఐఐటీ హైదరాబాద్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం జాతికి అంకితం చేశారు.

# నేడు కీలక ఘట్టం ఆవిష్కృతం

మేడారం ఫిబ్రవరి20(నిఘా న్యూస్) మంగళవారం పగిడిద్ద రాజు పూజరుల విడిది కేంద్రాన్ని పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 25 లక్షల రూపాయల నిధులతో నూతన విడిది కేంద్రాన్ని నిర్మించినట్లు మంత్రి తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గం పోనుగొండ్ల గ్రామం నుంచి నేడు సాయంత్రం పెనక వంశీయుల పూజారుల ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల నడుమ మేడారనికి కాలి బాటన పగిడిద్ద రాజు పడిగే తో పూజారులు పయనం కానున్నారని ఈ సందర్భంగా ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వం పూజరుల కోసం 25 లక్షల రూపాయల నిధులతో విడిది కేంద్రాన్ని నిర్మించింది అని తెలిపారు. పూజారులు విడిది కేంద్రంలో బస చేసి నేటి సాయంత్రం మేడారానికి చేరుకుంటారని దీంతో జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం ఔతుంది తెలిపారు.

# రాజ్యసభకు సోనియా నడ్డా ఏకగ్రీవం

మొదటిపేజీ తరువాయి..

మయాంక్ నాయక్ సైతం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నడ్డాతో సహా గెలుచిన నలుగురు బీజేపీ అభ్యర్థులల్లో ధోలకియా అత్యంత సంపన్నుడు. వజ్రాల వ్యాపారి అయిన ధోలకియా తన ఆస్తి విలువ రూ.279 కోట్లుగా డిక్లేర్ చేశారు. జేపీ నడ్డా రూ.9.36 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారు. ఈ అభ్యర్థులు ఎవరిపైనా ఎఫ్ఐఆర్‌లు కానీ, క్రిమినల్ విచారణలకు కానీ లేవని అఫిడవిట్‌లో డిక్లేర్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోనియా గాంధీతో పాటు భారతీయ జనతా పార్టీ నేతలు చున్నీలాల్ గారసియా, మదన్ రాథోడ్‌లు రాజస్థాన్ నుంచి ఎగువ సభకు ఎన్నికైనట్టు అసెంబ్లీ సెక్రటరీ మహావీర్ ప్రసాద్ శర్మ తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారంతో ముగిసింది. పోటీలో ఇతర అభ్యర్థులు ఎవరూ లేకపోవడంతో ఈ ముగ్గురు నేతలు పోటీలేకుండానే ఏకగ్రీవంగా పెద్దలసభకు ఎన్నికయ్యారు. షెడ్యూల్ ప్రకారం 56 రాజ్యసభ స్థానాలకు ఈనెల 27న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల పక్రియ ఫిబ్రవరి 8న నోటిఫికేషన్ విడుదలతో ప్రారంభమైంది. 27వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకూ ఓటింగ్ జరుగుతుంది. సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల్లో 50 మంది సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 2న ముగియ నుండగా, ఆరుగురి పదవీ కాలం ఏప్రిల్ 3న ముగుస్తుంది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎన్నికల బరిలో ఉన్న కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భారతీయ జనతా పార్టీ నుంచి నలుగురు అభ్యర్థులు పోటీలో ఉండగా, కాంగ్రెస్ నుంచి ఒక అభ్యర్థి పోటీకి దిగారు. రాష్ట్రం నుంచి మొత్తం ఐదు రాజ్యసభ స్థానాలకు ఐదుగురే పోటీ చేయడంతో వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మధ్యప్రదేశ్ విజేతల్లో కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ (బీజేపీ), `మధ్యప్రదేశ్ బీజేపీ మహిళా విభాగం అధ్యక్షురాలు మాయా నరోలియా (బీజేపీ), వాల్మీకి థామ్ ఆశ్రమం అధిపతి ఉమేష్ నాథ్ మహరాజ్ (బీజేపీ), కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు బన్సీలాల్ గుర్జర్ (బీజేపీ), `మధ్యప్రదేశ్ కాంగ్రెస్ విభాగం కోశాధికారి అశోక్ సింగ్ (కాంగ్రెస్) ఉన్నారు.

# జగత్ కిలాడి అరెస్టు

మొదటిపేజీ తరువాయి..

పక్కా ప్లాన్ తో వెంకన్న నుంచి లచ్చు నాయక్ ఆయన నివాసంలో డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వారం రోజుల క్రితం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్పేట తహసీల్దార్ ను సైతం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పట్టాదార్ పాస్ బుక్ జారీ చేసేందుకు ఓ వ్యక్తి నుంచి తహసీల్దార్ సత్యనారాయణ లంచం డిమాండ్ చేయగా.. బాధితుని ఫిర్యాదుతో పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు ఆ అధికారి పని పట్టారు. ఎమ్మార్వో డ్రైవర్ రూ.10 లక్షలు లంచం తీసుకుంటుండగా అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మార్వో తీసుకోమంటేనే తాను డబ్బు తీసుకున్నట్లు డ్రైవర్ అంగీకరించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# వికసిత కాశ్మీర్ కల సాకారం

మొదటిపేజీ తరువాయి..

నటించిన ఆర్టికల్ 370 గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. మంగళవారం జమ్మూ పర్యటనకు వెళ్లిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో సంభాషించారు. అలాగే మౌలానా ఆజాద్ స్టేడియంలో నిర్వహించిన సభలోనూ ప్రసంగించారు. ఆర్టికల్ 370పై ఈ వారంలో ఒక సినిమా విడుదల కానుందని విన్నాను. అది మంచి విషయం. ప్రజలు వాస్తవాలు తెలుసుకునేందుకు ఆ చిత్రం ఉపకరించనుంది. జమ్మూకశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 ప్రధానమైన అవరోధంగా ఉండేది. దానిని భాజపా తొలగించడంతో ఇప్పుడు ఈ ప్రాంతం సమతుల్యత దిశగా కదులుతోంది. దాని రద్దు తర్వాతే ఇక్కడి ప్రజలు రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయాన్ని పొందుతున్నారని మోదీ అన్నారు. అలాగే వారసత్వ రాజకీయాలపైనా విమర్శలు చేశారు. ఈ క్రమంలో జమ్మూ కశ్మీర్‌లో ఈరోజు 32 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కుటుంబ రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్ అనేక దశాబ్దాలుగా రాజవంశ రాజకీయాల బాధితురాలిగా ఉందన్నారు. వంశపారంపర్య రాజకీయాలు చేస్తున్న వారు తమ ప్రయోజనాల కోసం మాత్రమే చూసుకున్నారు తప్ప మీ ప్రయోజనాలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. వంశపారంపర్య రాజకీయాల వల్ల ఎక్కువగా నష్టపోయింది యువతేనని వెల్లడిరచారు. తమ కుటుంబం గురించి మాత్రమే ఆలోచించే వ్యక్తులు మీ కుటుంబం గురించి చింతించరని చెప్పారు. ఆర్టికల్ 370ని ప్రధాని మోదీ గోడతో పోల్చారు. ఆ గోడను బీజేపీ ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. జమ్మూకశ్మీర్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంగళవారం భారీ కానుకలు అందించారు. సంగల్దాన్ స్టేషన్` బారాముల్లా స్టేషన్ మధ్య మొదటి ఎలక్ట్రిక్ రైలును ప్రధాని ప్రారంభించారు. బారాముల్లా`శ్రీనగర్`బనిహాల్`సంగల్దాన్ సెక్షన్ (185.66 కి.మీ) మధ్య కొత్త రైలు మార్గంతో సహా జమ్మూ, కాశ్మీర్‌లో వివిధ రైల్వే ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. ఎంఏ స్టేడియంలో పదేళ్ల క్రితం డిసెంబర్ 2013లో జమ్మూలోని ఇదే స్థలంలో లాల్కర్ ర్యాలీని ఉద్దేశించి ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. జమ్మూలో కూడా ఐఐటీ, ఐఐఎం వంటి విద్యా సంస్థలు ఎందుకు నిర్మించలేరని అప్పుడు ప్రశ్నించామని, ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చామని స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్మించామని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్రానికి చెందిన రెండు ఎయిమ్స్, ఐఐటి, ఐఐఎంలు వచ్చాయి. జమ్మూ కాశ్మీర్‌లో సామాజిక న్యాయం కొత్త అధ్యాయం ప్రారంభమైంది. గుజ్జర్లు, పహారీలు, ఎస్టీలు, ఎస్సీలు, కాశ్మీరీ పండిట్లు, పశ్చిమ పాకిస్తాన్ నుంచి వచ్చిన శరణార్థులు రాష్ట్రంలో తమ హక్కులను పొందారని గుర్తు చేశారు. ఆర్టికల్ 370' సినిమా విషయానికొస్తే ఆదిత్య సుహాస్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆర్టికల్ 370 నేపథ్యంలో కశ్మీర్‌లో జరిగిన పరిస్థితుల ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ఇందులో ఓ పవర్‌ఫుల్ ఇంటెలిజెన్స్ ఏజెంట్‌గా యాక్షన్ అవతారంలో కనిపిస్తూ ఆకట్టుకోనుంది యామీ. జియో స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియమణి కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈనెల 23న ఈ చిత్రం విడుదల కానుంది.

# బిఆర్ఎస్ తో పొత్తు అన్నోడిని చెప్పుతో కొట్టండి

మొదటిపేజీ తరువాయి..

పార్టీ చేపట్టిన విజయ సంకల్పయాత్రాని తాండూరు పట్టణ కేంద్రం నుండి శ్రీకారం చుట్టారు. తాండూరు పట్టణ కేంద్రంలోని ఇందిరా చౌక్ లో చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కేంద్రమంత్రి బిఎల్ వర్మ, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని విజయసంకల్ప యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ స్థానాలను బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుందని తెలిపారు. బిజెపి పార్టీ గెలుపు దిశగా పయనిస్తుందని పేర్కొన్నారు. విజయ లక్ష్యంతో ప్రతి కార్యకర్త పార్లమెంటు ఎన్నికల్లో పని చేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వంపై ప్రజలలో ఆదరణ పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



**పెబ్బేరు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన బోయ బక్క తిరుపతయ్య గుండె సంబంధిత సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యులు ఆయనకు శస్త్ర చికిత్స చేసి ఒక స్టంటును అమర్చారు.మరో రెండు స్టంట్ లు అమర్చేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉండడం వల్ల గ్రామ నాయకులు పాపిరెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారికి ప్రభుత్వం తరఫున "రెండు లక్షల" రూపాయల విలువ గల ఎల్ఓసి మంజూరు చేయించారు.మంజూరైన ఎల్ఓసి పత్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అత్యంత ఖరీదైన శాస్త్ర చికిత్సల్లో ఒకటైన గుండె సహాయం అందించి తమ కుటుంబానికి భరోసాగా నిలిచిన వనపర్తి ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శివ స్వాముల మహా పడిపూజ



**తాండూరు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని మంతన్ గౌడ్ గ్రామంలో మాజీ సర్పంచ్ సత్యమ్మ దేవేందర్ రెడ్డి పటేల్ నివాసంలో శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోహిత్ మహారాజ్ శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. మంతన్ గౌడ్ గ్రామంలో ఉదయం నుంచి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి శివమాల ధరించిన శివ స్వాములు తరలివచ్చి ఉదయం నుంచి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. శివనామ స్మరణం తో గ్రామమంతా మారు మ్రోగింది. శివ స్వాములు, గ్రామస్తులు, తీర్థ ప్రసాదం అన్న ప్రసాదం స్వీకరించారు.

## నేడు విశాఖకు రక్షణ మంత్రి రాక



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ రానున్నారు. ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 3:15 నిమిషాలకు నేవి బేస్‌కు చేరుకుంటారు. సముద్రిక నేషనల్ ఆడిటోరియంలో ప్రారంభ వేడుకల్లో సాయంత్రం నాలుగు గంటలకు జరిగే మిలాన్ ప్రారంభ వేడుకల్లో పాల్గొంటారు. రాత్రి 7:15 నిమిషాలకు నేషనల్ కమాండ్ ఆఫీసర్ల మెస్ లో జరిగే విందులో పాల్గొంటారు.

## పోచమ్మ దేవాలయానికి లక్ష విరాళం



**రామంతపూర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** రామ్రెడ్డి నగర్ లో నల్ల పోచమ్మ దేవాలయం లో విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బిజెపి నాయకులు సత్యసాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ గడ్డం సాయికిరణ్ నల్ల పోచమ్మ దేవాలయానికి లక్ష రూపాయల విరాళాన్ని దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ నల్ల పోచమ్మ దేవాలయ అభివృద్ధికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చిన మేరకు లక్ష రూపాయల విరాళం అందజేసినట్లు తెలిపారు. బుధవారం నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహ పునః ప్రతిష్ట ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ ప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కమిషనర్ ను కలిసిన ఆర్యవైశ్య ప్రతినిధులు



**బాలాపూర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ గుప్తను సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తమకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మాజేటి మురళీధర్ గుప్త, బడంగ్పేట్ నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తొనుపునూరి శ్రీనివాస్ గుప్త, నాదర్గుల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంగాల ఓంకారం గుప్త, కార్యవర్గ సభ్యులు వైశ్యులు పాల్గొన్నారు.

# సమస్యలపై గళ మెత్తిన ఉప్పల్ ఎమ్మెల్యే

సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని కౌన్సిల్ లో డిమాండ్

**ఉప్పల్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను మంగళవారం జరిగిన కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలోని ఉప్పల్, నాచారం రామంతపూర్ హబ్సిగూడ, కాప్రా, చెర్లపల్లి తదితర ప్రాంతాల్లోని చెరువులను అభివృద్ధి చేయాలని, చెరువులలో పెరిగిన గుర్రపు డెక్క తొలగించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని 10 డివిజన్ లలో డ్రైనేజ్ సమస్యలు,రోడ్లు,విధి దీపాల సమస్యలను తీర్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో స్మశానవాటికలు అభివృద్ధికి గ్రేటర్ నిధులు కేటాయించిన అభివృద్ధి పనులు కొనసాగడం లేదని నిలిచిపోయిన పనులను వెంటనే కొనసాగించాలని సూచించారు. వీధి కుక్కల నుంచి ప్రజలను రక్షించేందుకు చర్యలు చేపట్టాలని, బోర్ వెల్స్ మరమ్మత్తులు చేపట్టాలని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. ఉప్పల్, కాప్రా సర్కిళ్ల



పరిధిలో పార్కింగ్ కు ప్లేస్ లెకుండా హెటల్ అండ్ రెస్టారెంట్స్ లకు అనుమతులు ఇవ్వరాదని ఇస్తే పార్కింగ్ సమస్య ఏర్పడుతుందని వివరించారు. సమావేశం దృష్టికి తీసుకువచ్చిన అంశాలకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.

# రోగాలను అంటిస్తున్న మరుగుదొడ్లు

### కంపు కొడుతున్న మూత్రశాలలు




**గంభీరావుపేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ స్తూపం వద్ద ప్రధాన రహదానికి అనుకొని ఏర్పాటు చేసిన మూత్రశాలలు నిర్వహణ పర్యవేక్షణ కరువై కంపు కొడుతున్నాయి. బిఆర్ఎస్ హయాంలో సర్పంచ్ శ్రీధర్ పంతులు ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో ప్రజల అవసరాల కోసం మరుగుదొడ్లను నిర్మించారు.సర్పంచ్ పాలకవర్గం పదవి కాలం ముగియడంతో పర్యవేక్షణ కరువైంది. ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తుంది. మరుగుదొడ్లకు నిత్యం నీటి సదుపాయం కల్పించాల్సి ఉండగా అటువంటి ఏర్పాట్లు ఏమి చేయలేదు. పక్కనే కూరగాయల మార్కెట్ ఉండడంతో నిత్యం వందలాదిమంది ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుంటారు. మరుగుదొడ్లు కంపు కొడుతుండడంతో అందులోకి ఎవరు వెళ్లడం లేదు. దీంతో ఆ ప్రాంతంలోనే బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తున్నారు. చుట్టుపక్కల షాపుల వారు కూరగాయల అమ్మకం దారులు ఆ ప్రాంత ప్రజలు దుర్వాసనతో నరకం చూస్తున్నారు. నిత్యం వందలాది మంది నిలబడి ఉండే ప్రాంతం కాబట్టి దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నామని మండిపడుతున్నారు. పురుషుల కొరకు నిర్మించిన మరుగుదొడ్డికి తాళం వేశారు. కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారికి అనుకొని ఉండటంతో బస్సులలో వచ్చే ప్రయాణికులు దూరం నుంచి వచ్చి అత్యవసర పరిస్థితులలో మరుగుదొడ్లను వినియోగించుకుందామంటే మరుగుదొడ్లు కంపు కొడుతుందని ప్రయాణికులు మండి పడుతున్నారు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడంతో దుర్వాసనతో రాకపోకలు సాగించే ప్రజలు రోగాలు వస్తాయని జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరుగుదొడ్లను శుభ్రం చేసి ప్రజల అవసరాల కోసం వినియోగంలోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కాలనీలలో పర్యటించిన బిజెపి నేతలు

**రామంతపూర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్. న్యూ గోకలే నగర్ కాలనీ మహంకాళి టెంపుల్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలు త్రాగే నీటి సమస్య, రోడ్డు సమస్య లను కాలనీ వాసులు రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు ను కలిసి వివరించారు. వెంటనే వెంకట్రావు వాటర్ వర్క్స్ విభాగం సూపర్వైజర్ కిషన్ తో కలిసి కాలనీలో పర్యటించి ఎక్కడైతే వాటర్ సరిగా రావడం లేదో ప్రాంతం వారికి మంచినీరు సరఫరా జరిగేలా చూడాలని సూచించారు. తగు చర్యలు తొందరగానే తీసుకుంటామని జలమండలి అధికారులు తెలిపారు. మహంకాళి అమ్మవారి టెంపుల్ ఎదురుగా ఉన్న రోడ్డు సమస్య కూడా తొందరగానే వేయిస్తామని వెంకట్రావు కాలనీ పెద్దలకు హామీ ఇచ్చారు.సమస్యలు తెలిపిన వెంటనే స్పందించి సమస్యలను పరిశీలించిన వెంకట్రావు కు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు వి.సంజీవరెడ్డి, పి.విజయ్ కుమార్,



జగన్నాథం, దయానంద్ శర్మ వారితో పాటు బిజెపి నాయకులు రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకురి కుమారస్వామి, కందకట్ల దయానంద రెడ్డి, వేముల తిరుపతయ్య, అల్లాడి నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లు తగిలి వృద్ధుడి మృతి

- ఊర్లపై దండెత్తిన వానర సైన్యాలు
- నివారణకై అమర్చిన విద్యుత్ వైర్లు
- తిరుమలాయపాలెంలో ఇది రెండవ ఘటన



**పాలేరు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గ్రామాలపై వానరా సైన్యాలు దండయాత్రతో రైతులు, వృద్ధులు వాటి పట్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అవి రాకుండా ఉండేందుకు వాటి నివారణకై తీసుకునే చర్యల్లో తిరిగి వారే బలవుతున్నారు. అలాంటి సంఘటనలు తిరుమలాయపాలెం మండలంలో ఇప్పటికీ ఇది రెండవ ఘటన ఇక వివరాల్లోకెళ్తే, ఖమ్మం జిల్లా ,తిరుమలాయపాలెం మండలం, కుక్కరేణి గ్రామాని చెందిన గద్దల గోపయ్య (70) సంవత్సరాలు అనే వ్యక్తి కోతులు వచ్చి అతని ఇంటి ఆవరణలో గల రేకులను మొక్కలను నాశనం చేస్తున్నాయనే నెపంతో అవి రాకుండా ఉండేందుకు విద్యుత్ వైర్ కు బైండింగ్ వైర్ అమర్చి దానిని రేకుల మీద నుంచి అతని ఇంటి చుట్టూ ఉన్న ఫెన్సింగ్ వైర్‌కు విద్యుత్ సరఫరా ఇచ్చారు. మరునాడు మంగళవారం అతని ఇంటికి చాలా కోతులు రావడంతో సప్లై ఇచ్చిన కరెంటు తీగను మరిచిపోయి వాటిని వెళ్ళగొట్టే క్రమంలో ప్రమాదవశాత్తు ఫెన్సింగ్ అనుకోన్న రేకుని తాగడం వల్ల అతనికి విద్యుత్ ప్రవహించి అక్కడికక్కడే మృతి చెందాడు, మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు తిరుమలాయపాలెం ఎస్సై గిరిధర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కొన్ని రోజుల క్రితమే ఇలాంటి సంఘటనే హైదర్ సాయిపేట గ్రామంలో జరిగి రైతు మృతి చెందాడు ఇప్పటికైనా అధికారులు కోతులపై చర్యలు తీసుకొని ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని మండలంలోని ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు కోరారు.

# రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్



### సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోండి

### డిఎస్పి ముందు హాజరైన 50 మంది రౌడీ షీటర్లు

**తూప్రాన్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** నేర చరిత్ర కలిగిన రౌడీషీటర్ లు ఇకనుండి సత్ప్రవర్తనతో ఉండాలని వారి జీవితంలో మార్పు రావాలని ఏర్పాటు చేసిన రౌడీషీటర్ల సమావేశంలో తూప్రాన్ డిఎస్పీ వెంకట్ రెడ్డి కోరారు. తూప్రాన్ సర్కిల్ పరిధి లోని తూప్రాన్, శివ్వంపేట్, వెల్దుర్తి, మనోహరబాద్ పోలీస్ స్టేషన్ ల పరిధిలోనీ సుమారు 50 మంది రౌడీ షీటర్ లను మంగళవారం డిఎస్పీ వెంకట్ రెడ్డి ముందు హాజరు. ఆయన ఉన్న కేసు పూర్వపరాలను ఒక్కొక్కరిని విడి విడిగా ఒక్కొక్కరిపై ఉన్న పాత కేసుల పూర్వాపరాలు విచారించిన పిదప ఇక పై సత్ప్రవర్తన కలిగి ఉండి నేర చరిత్ర లేకుండా జాగ్రత్త పడాలని సమాజంలో మంచి వ్యక్తులుగా ఉండాలని కోరారు. మీ జీవితంలో మంచి మార్పు రావాలని సమాజంలో మంచి గుర్తింపు వచ్చేటట్లు మెలగాలని ఇకమీదట ఎలాంటి నేరాలు అశాంతి కార్యకలాపాలు చేయవద్దని సూచించారు. సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సిఐ కృష్ణ, ఎస్ఐ శివానందం, శివ్వంపేట్ ఎస్.ఐ మహిపాల్ రెడ్డి, వెల్దుర్తి ఎస్ఐ నవతగౌడ్, మనోహరబాద్ ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణమస్తు చెక్కులు అందించిన ఎమ్మెల్యే




**పాడేరు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** నూతన దంపతులకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు వైయస్సార్ షాది తోఫా కింద అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబంధించి 78,75,000 సాయం ప్రభుత్వం అందించింది. లబ్ధిదారులైన జంటలకు మంగళవారం కలెక్టర్ విజయ సునీత పాడేరు ఎమ్మెల్యే కొత్తగులల్లి భాగ్యలక్ష్మి సంయుక్తంగా అందజేశారు. వీరిలో అరకు నియోజకవర్గం నుంచి 32 రంపచోడవరం నుంచి 31 పాడేరు నుంచి 20 జం టలకు సాయం అందించారు.

## గోల్నాకలో వికసిత్ భారత్ ప్రచారం



**నల్లకుంట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ, అంబర్ పేట నియోజకవర్గం ఆధ్వర్యంలో నల్లకుంట డివిజన్ లోని గోల్నాక కారా?నా గల్లి, న్యూ నల్లకుంట మేధా స్కూల్ వద్ద ప్రధానమంత్రి, నరేంద్ర మోడీ సంకల్పించిన "వికసిత్ భారత్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆధార్ కార్డు అప్డేట్, ముద్ర లోన్ ఉచిత వైద్యం, జన్ ధన్ యోజన, ఉజ్వల గ్యాస్ పథకాలకు సంబంధించి సామాన్యులకు అందించే దిశగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు,నల్లకుంట కార్పొరేటర్ అమృత ముఖ్య అతిథులుగ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అనురాధ గుప్తా లక్ష్మణ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజానగరం బరిలో స్వతంత్ర అభ్యర్థిగా బర్ల



**కోరుకొండ, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటికీ బలహీన వర్గాల బ్రతుకులు మారవాని బలహీనవర్గాల ప్రతినిధి బర్ల బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాజా నగరం నియోజకవర్గంలో లక్ష 55 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు ఉన్న నియోజకవర్గంలో దశాబ్దాలుగా అగ్రకులాలు పాలించడం బాధాకరము కడు శోచనీయమని అన్నారు. దశాబ్ద కాలం నుండి బలహీనవర్గాల ఓట్ల శాతం ఎక్కువగా ఉండి, జనాభా దామాష పద్ధతిలో బీసీ నాయకులకు సీటు కేటాయించాలని టిడిపికి అలాగే ఇతర పార్టీలకు విన్నవించడం జరిగిందన్న బాబురావు. రాజకీయ పార్టీలన్నీ కూడా బీసీకి సీట్ ఇవ్వాలన్నది ప్రధాన డిమాండ్ అయితే పార్టీలన్నీ కూడా పెడచెవిని పెట్టి ఇవాళ మరల అగ్రకులాలకే సీట్లు కేటాయించడం వలన బలహీన వర్గాల ప్రతినిధిగా తీవ్రంగా ఖండిస్తూ ఇండిపెండెంట్ అభ్యర్థిగా రాజానగరం నియోజకవర్గం నుండి నిలబడడం జరుగుతుందని బర్ల బాబురావు తెలిపారు.

## గీతా మందిరంలో భీష్మ ఏకాదశి వేడుకలు



**గోకవరం, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గోకవరం గీతా మందిరంలో భీష్మ ఏకాదశి వేడుకలు. భీష్మ ఏకాదశి సందర్భంగా గోకవరం గ్రామం స్థానిక గీతా మందిరం నందు సనాతన ధర్మ ప్రబోధనా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా ఆధ్వర్యంలో శ్రీకృష్ణ పరమాత్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది మహిళా భక్తులు పాల్గొని శ్రీకృష్ణునకు పాలాభిషేకం,విష్ణు సహస్రనామం,భగవద్గీత పారాయణ చేశారు.ఈ సందర్భంగా తోట సాయిబాబా మాట్లాడుతూ ఏకాదశి తిథి సాక్షాత్తు విష్ణు స్వరూపమని కావున ఏకాదశి నాడు చేసే పరమేశ్వర ఉపాసన అనేక రెట్లు పుణ్య ఫలితాన్నిస్తుందని అన్నారు.సహజంగా పుణ్య తిథులు భగవంతుని పేరు మీదుగా ప్రసిద్ధి చెందుతాయని కానీ ఈ మాఘ శుద్ధ ఏకాదశి మాత్రం భక్తుడైన భీష్ముని పేరు మీదుగా భీష్మ ఏకాదశిగా ప్రసిద్ధి చెందిందని ఇది భక్తులపై భగవంతునికున్న అవ్యాజ అనుగ్రహానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో గండి వాణి,తటవర్తి సత్యవతి,గండి వేణమ్మ,ఆమర్తి మంగాయమ్మ,దాసరి కాసులమ్మ, సుంకర వరలక్ష్మి,చిట్నీడి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి వార్షిక ఉత్సవాలు



**గోకవరం, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గోకవరం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి వద్ద శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి కళ్యాణం, కలశస్థాపన మహోత్సవములు అత్యంత వైభవంగా జరిగాయి. స్వామి వారి భక్తులందరూ వచ్చి స్వామివారి కళ్యాణం తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం స్వామివారిని రథం లో ఉరేగిస్తూ కోలాటం, బాణ సంచాకాల్పులు, తీన్ మార్ బృందం,అమ్మవారి వేషధారణ కాంతారా, కాళికా మాత, నల్లమరు వేషధారణలతో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.

## ఆత్మ త్యాగం చేసిన సిరిపురం విగ్రహాన్ని నెలకొల్పాలి

### గ్రేటర్ హైదరాబాద్ బీసీ విద్యార్థి సేన ప్రధాన కార్యదర్శి గుర్రం రఘు



**ఉప్పల్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ప్రాణాలను అర్పించిన సిరిపురం యాదయ్య విగ్రహాన్ని ఉస్మానియా యూనివర్సిటీ ఎన్‌సిసిగేటు వద్ద నెలకొల్పాలని, ఎన్ సి సి గేటు కు సిరిపురం యాదయ్య నామకరణం చేయాలని గ్రేటర్ హైదరాబాద్ బీసీ విద్యార్థి సేన ప్రధాన కార్యదర్శి గుర్రం రఘు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో అసలు బాసిన సిరిపురం యాదయ్య14వ వర్ధంతి సందర్భంగా ఎన్సిసి గేటు వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో గుర్రం రఘు పాల్గొన్నారు. సిరిపురం యాదయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా గుర్రం రఘు మాట్లాడుతూ ఆత్మత్యాగం చేసిన ప్రదేశంలోనే సిరిపురం యాదయ్య విగ్రహాన్ని నెలకొల్పాలని అలాగే ఓ యు ఎన్ సి సి గేటుకు సిరిపురం యాదయ్య పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయాన్ని కొత్త ప్రభుత్వం దృష్టి పెట్టాలని యాదయ్య చేసిన త్యాగం తెలంగాణ ఉద్యమ చరిత్రలో నిలిచిపోయిందని గుర్తు చేశారు.

## జగనన్న గెలుపుతోనే ఆంధ్ర ప్రదేశ్ ప్రగతి

### ఎస్సీ జోనల్ ఇంచార్జ్ ఏడు కొండలు



**గోకవరం, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గోపాలపురం నియోజకవర్గంలో వాలంటీర్ ల అభినందన సభలో హోమ్ మంత్రి తానేటి వనిత సమక్షంలో వాలంటీర్ లను అభినందిస్తూ మాట్లాడిన ఉభయ గోదావరిజిల్లాల వైసీపీ యస్.సి సెల్ జోనల్ ఇంచార్జ్ గుల్లా ఏడుకొండలు. ఈ సందర్భంగా తానేటి వనితను గోపాలపురం ఎమ్మెల్యేగా డా.గూడూరి శ్రీనివాస్‌ని రాజమండ్రి ఎంపీ గా గెలిపించాలని కోరుతూ జగనన్న మళ్లీ ఎందుకు గెలవాలో వివరిస్తూ,జగనన్న గెలుపే ఆంధ్రప్రదేశ్ ప్రగతి అని, జగనన్న గెలుపే ప్రతి పేదవాడు ఉన్నత స్థితికి చేరడానికి సోపానం అని పునరుద్ఘాటించారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరి



**తాండూరు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ జాతీయ పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి వేయించాలని డాక్టర్ గోపాల్ వైద్య సిబ్బందికి సూచించారు. బషీరాబాద్ మండల పరిధిలోని నవల్గ గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ గోపాల్, పిహెచ్ఎన్ ఎలిజబెత్ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆరోగ్య వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్విన్ కుమార్, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ సూచనల మేరకు వచ్చే నెల మార్చి 3వ తేదీ నుండి బూత్ స్థాయిలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల మందు వేయు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనివార్య కారణాల వలన మార్చి మూడవ తేదీన పల్స్ పోలియో చుక్కలు వేయించుకొని, మిగిలిపోయిన చిన్నారులకు 4వ తేదీన, 5వ తేదీన వైద్య సిబ్బంది ఇంటింటికి సందర్శించి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని వెల్లడించారు. పల్స్ పోలియో చుక్కలు వేయు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.




**జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీకి నామినేషన్ దాఖలు చేసిన గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్.**

*–గోల్నాక ఫిబ్రవరి 20(నిఘా న్యూస్):*

# డిగ్రీ కళాశాలలో కల్చరల్ ఫెస్ట్

### విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ మంత్రి ఈటల




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గత రెండు రోజులుగా వివేకానంద డిగ్రీ కాలేజీలో జరుగుతున్న కల్చరల్ ఫెస్టివల్ విద్యార్థులలో పెద్ద ఎత్తున ఆనందాన్ని కలిగించింది. వారిలో ఉన్న సృజనాత్మకతను బయటకు తీసింది. సుమారుగా 30 డిగ్రీ కాలేజీలు విద్యార్థులు పాల్గొన్న ఈ ఫెస్ట్ ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ ఐదవ స్థానానికి చేరడానికి కారణం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వంలో ఉన్న పారదర్శకత అని, దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ అవసరం ఎంతైనా ఉన్నదని, ఈ భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టే సత్తా ఉన్న ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ అని అన్నారు. కరోనా సమయంలో ఈ దేశాన్ని, ప్రపంచ దేశాల్ని కాపాడినది ఈ దేశంలో సైంటిస్టులని, వారందరికీ మంచి ఉత్సాహాన్ని ఇచ్చి వ్యాక్సిన్ కనుగొనడంలో భారత ప్రభుత్వం కృషిని ప్రోత్సాహాన్ని, మరువలేమని తెలియజేశారు. ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏసిపి శ్రీనివాస రావు వివేకానంద డిగ్రీ కాలేజ్ ఎన్‌సిసి విద్యార్థులు సమాజానికి బాగా సేవ చేస్తున్నారని, పూర్తి సమయం వచ్చి ప్రభుత్వానికి సహకరించారని అభినందించారు. అలానే యువత డ్రగ్స్ కి అలవాటు కాకూడదని, డ్రగ్స్ రహిత దేశం మన ప్రభుత్వ ఆశయమని తెలియజేస్తూ ఈ సందర్భంగా కల్చరల్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కొలదాల నరేష్ డైరెక్టర్ కెవి లావణ్య, ఆర్గనైజేషన్ డీన్ మౌనిక ప్రిన్సిపల్ బి.ఎన్ రాజేష్, సంఘమిత్ర డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ వనిత, డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ప్రిన్సిపల్ రాజయ్య పాల్గొన్నారు.

# చెన్నూరులో ఖేలో ఇండియా కేంద్రం ప్రారంభం



**పాలకుర్తి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** జిల్లా స్థాయి ఖెలో ఇండియా సెంటర్ ప్రారంభోత్సవం చైర్మన్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి అనుమతితో జనగామ జిల్లాలో నూతనంగా కబడ్డీ క్రీడకు గాను జిల్లా స్థాయి ఖేలో ఇండియా సెంటర్ ను స్థానిక పాలకుర్తి మండలం జడ్.పి.హెచ్.ఎస్ చెన్నూర్ గ్రామంలొ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఆదేశానుసారం ఈ కబడ్డీ అకాడమీ ప్రారంభించారు. ఖేలో ఇండియా సెంటర్ కోచ్ ఓరుగంటి సురేష్ నేషనల్ కబడ్డీ ప్లేయర్ ఉదయం సాయంత్రం వేళల్లో నిర్వహించబడుతుంది. ఇట్టి ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ అకాడమీలో పేరు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షురాలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరియా జాతృత పాలకుర్తి ఎస్సై లింగారెడ్డి మహాత్మ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గంట రవీందర్ మండల నోడల్ ఆఫీసర్ పోతుగంటి నర్సయ్య గ్రామ ఎంపీటీసీ పుస్కూరి కళింగ రావు మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్ దొంతమల్ల గణేష్, తాజా మాజీ ఛైర్మన్ మహమ్మద్ అబ్బాస్ కారుపోతుల వెంకటయ్య జంపాల అంజయ్య జోడు సంతోష్ పిఇటి శ్రీనివాస్ మొగులగాని నరేష్, బెల్లంకొండ సాయి. ఉపాధ్యాయులు మండలక్రీడాకారులు పాల్గొన్నారు.

# బదిలిపై వెళ్తున్న ఎంపీడీవోకు సన్మానం



**వలిగొండ, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** వలిగొండ మండల ఎంపీడీవో పనిచేసిన గీతారెడ్డి బదిలీపై వెళ్లడం జరిగినది. వారికి మంగళవారం ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు ఎంపీపీ జడ్పిటిసి స్థానిక సర్పంచ్ తదితరులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నూతి రామేష్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీతారెడ్డి మండల పరిధిలోని గ్రామ పంచాయతీలకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఆమెకు శాలువాలతో సన్మానించడం జరిగినది. అనంతరం నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో జితేందర్ రెడ్డికి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి స్థానిక సర్పంచి బోళ్ల లలితా శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ, ఎంపీటీసీలు కుందారపు యశోద, పల్లెర్ల భాగ్యమ్మ సామ రాంరెడ్డి, కాంట్రాక్టర్ అరూర్ నరసింహ, పంచాయతీ కార్యదర్శి మండల అధ్యక్షుడు వీసం నరేందర్ వలిగొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శిలు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురం యాదయ్యకు నివాళులు



### ఓయు గేటుకు సిరిపురం యాదయ్య పేరును పెట్టాలి తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ

**ఘట్ కేసర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సిరిపురం యాదయ్య చేసిన ఆత్మ త్యాగంతోనే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున లేచి కల సాకారమైందని జయ జయ హే తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీ నగర్‌లోని పిట్టల ఆర్గానిక్ ఆవరణలో తెలంగాణ ఉద్యమకారులు, పిట్టల శ్రీశైలం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ప్రాణాలను అర్పించిన సిరిపురం యాదయ్య 14వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం జారిగింది. తెలంగాణ రచయిత అందెశ్రీ, మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సిరిపురం యాదయ్య ఆత్మత్యాగం చేసిన ప్రదేశంలోనే ఆయన విగ్రహాన్ని నెలకొల్పటం తో పాటు. ఓయు ఎన్ సీ సీ గేటుకు సిరిపురం యాదయ్య పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కొత్త ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. యాదయ్య చేసిన త్యాగం తెలంగాణ ఉద్యమ చరిత్రలో నిలిచిపోయిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మారావు, సహకార సంఘం డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ జంపాల రమేష్, మాజీ సర్పంచ్ గాంధారి లక్ష్మీనారాయణ, నాయకులు శంకర్ రెడ్డి, వెంకట్ నారాయణ, దయాకర్ రెడ్డి, మల్లయ్య, జంగారెడ్డి, సామాజిక కార్యకర్తలు జీవన్ రెడ్డి, చిలకా గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అందరినీ ఆలోచింపజేసే.. సుందరం మాస్టర్

### వైవా హర్ష, దివ్య శ్రీపాద జంటగా నటించిన సినిమా ఈనెల 23న విడుదల




**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** వైవా హర్ష, దివ్య శ్రీపాద జంటగా నటించిన సుందరం మాస్టర్ సినిమా ఈనెల 23 న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. సినిమా ప్రమోషన్ లో భాగంగా చిత్ర హీరో హర్ష మంగళ వారం నగరంలో గల ఒక హోటల్ లో మీడియాతో మాట్లాడుతూ సుందరం మాస్టర్ అందరినీ కడుపుబ్బా నవ్విస్తాడు అని పేర్కొన్నారు. కలలు కంటే ఎవరైనా వెండి తెర పై మెరుస్తారు అన్నారు. హీరో రవి తేజ ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఎదిగిన హీరో అని కొనియాడారు. ఆయన నిర్మాతగా తీసిన సినిమా ద్వారా హీరో గా పని చేయడం ఆనందంగా ఉందన్నారు. తన స్నేహితుడు, హీరో సాయి ధరమ్ తేజ చేతుల మీదుగా చిత్ర టీజర్, మెగా స్టార్ చిరంజీవి చేతుల మీదుగా ట్రెయిలర్ విడుదల కావడం సంతోషంగా వుంది అన్నారు. ఇందులో గిరిజనులు ఇంగ్లీష్ బాగా మాట్లాడుతారు. ఈ చిత్రం అందరినీ ఆలోచింప చేస్తుంది. దర్శకుడు మొత్తం 1100 మందినీ ఆడిషన్స్ చేసి 47 మంది నటులను ఎంపిక చేశారు. ఈ సినిమా తరువాత తాను ఐదు సినిమాలలో హీరో పాత్రలు చేస్తానని కథలు అన్ని సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ చిత్రం ఈనెల 23 న ప్రపంచ వ్యాప్తంగా వెయ్యి స్క్రీన్ల లో విడుదల కాబోతుంది. డైరెక్టర్ కళ్యాణ్ సంతోష్ చిత్రాన్ని చక్కగా తెర కెక్కించారు అన్నారు. హీరో రవితేజ కొత్త వాళ్ళని ప్రోత్సహించడం గర్వకారణంగా వుందని అన్నారు. ఈ సినిమా కథ విన్నప్పుడు హిట్ గ్యారంటీ అని నమ్మకం కలిగింది అన్నారు. టీజర్ కి మించి సినిమా వుంటుంది అన్నారు. ఈ సినిమా ఫీల్ గుడ్ మూవీ అన్నారు. ఆర్ట్ డైరెక్టర్ చంద్ర మౌళి గతంలో ఉగ్రం, డి జే టిల్లు వంటి సినిమాలకు పని చేశారని గుర్తు చేశారు. ఈ చిత్రానికి నిర్మాతలు సుధీర్, నాయక్ అన్నారు. ఆర్.టి.టీమ్ వర్క్స్, గోల్డెన్ మీడియా బ్యానర్స్‌పై రూపొందుతోన్న ఈ చిత్రంలో హీరోయిన్ గా దివ్య శ్రీపాద జంటగా కనిపించనున్నారు. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వంలో రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు నిర్మాతలుగా ఈ చిత్రం తీశారు. అన్నారు. ఆర్.టి.టీమ్ వర్క్స్, గోల్డెన్ మీడియా బ్యానర్స్‌పై రూపొందుతోన్న ఎంటర్‌టైనర్ 'సుందరం మాస్టర్' అన్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తోన్న ఈ మూవీకి దీపక్ ఎరెగడ సినిమాటోగ్రఫీ అందించారని ఆయన వివరించారు.



**ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులును ఉప్పల్ సర్కిల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘుపతి రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్, పాశికంటి నాగరాజు, ఆకిటి ఆగంరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.**

*–ఉప్పల్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):*

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వలిగొండ, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన మహ్మద్ ఖలీల్ గుండెపోటుతో మరణించాడు. అతని కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి. ఖలీల్ కుటుంబాన్ని పరామర్శించి అతని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి సుంకిశాల పరమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, ప్రధాన కార్యదర్శి కొడితాల కరుణాకర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సురేష్, కొప్పుల బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిర బోయిన నరసింహ శీను రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఉన్న పళంగా.. ఉద్యోగాలు తొలగిస్తే ఎలా..!

### సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అవుట్ సోర్సింగ్ నర్సుల తొలగింపు

### ప్రజాభవన్‌లో నోడల్ అధికారికి వినతి పత్రం



**సిద్దిపేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఆస్పత్రిలో ఒప్పందంపై ఔట్ సోర్సింగ్ విధానంలో తీసుకున్న స్టాఫ్ నర్స్ లను ఎలాంటి సమాచారం లేకుండా విధులనుండి తొలగించడంతో వారి కుటుంబాలు రోడ్డునపడే అవకాశాలు ఉన్నాయని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్ స్టాఫ్ నర్సులతో కలసి మంగళవారం హైదరాబాద్ ప్రజా భవన్ లో నోడల్ అధికారికి వినతి పత్రం ఇచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు ఇలా మాట్లాడుతూ నోడల్ అధికారి సానుకూలంగా స్పందించారు ఈవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కరించే విదంగా కృషి చేస్తానని హామి ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ సిబ్బంది, సంపత్,రాజ్ కుమార్,ముకన్య,బాలస్వామి,తార, గీత, శ్వేత, బాల్ లక్ష్మి, వనజ తదితరులు వంద మంది పాల్గొన్నారు.

## ఉర్సు జాతరలో అన్న ప్రసాదం



**తాండూరు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** దైవచింతనతోనే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ మహారాజ్ వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని ఉర్సే షరీఫ్ హాజరత్ శహింశా ఖాద్రీ ఉర్సు జాతర ఉత్సవాలు ఉర్సు కమిటీ అధ్యక్షులు ఎండి. మస్తాన్, ఉపాధ్యక్షులు మహమూద్, ఉర్సు కమిటీ సభ్యులు మునీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అయితే గంధము (సందల్)ను పురస్కరించుకుని అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ మహారాజ్, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, రోహిత్ మహారాజ్ అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం సంత రోజు కావడంతో ప్రజలు, వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## ఈనెల 25న ఉచిత వైద్య శిబిరం



**నారాయణపేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గీత ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదిన ఉట్కూరు జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల లో ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 1గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ శాస్త్ర చికిత్స నిపుణులు విశ్వనాథ్ స్త్రీ వైద్య నిపుణురాలు గీతతెలిపారు ఈసందర్భంగా తమ హాస్పిటల్ లో మంగళవారం ఉచిత మెగా వైద్య శిభిరం కరపత్రం విడుదలచేసి వారు మాట్లాడుతు ఈ వైద్యశిభిరంలో స్త్రీ సంబదింత వ్యాదులు జరనరల్ వ్యాధులు కిడ్నీ, మూత్రంలో కిడ్నీ స్టోన్స్ మంట మగ వారిలో నరాల బలహీనత తదితర వ్యాధులతోపాటు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేయబడునని ఈశిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్ రెడ్డి స్పందన శాంత, థౌసిప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయండి

### కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్



**మౌలాలి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో స్పోర్ట్స్ కి సంబందించిన అంశాలపై చర్చ జరగగా ఓల్డ్ మీర్పేట్ కు చెందిన బండబావి గ్రౌండ్ అభివృద్ధిలో భాగంగా ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా తీర్చిదిద్ది అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి ద్వారా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ అధికారులను కోరారు.

## నాటు సారా నిర్మూలనపై అవగాహన



**పినపాక, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ ఎస్టి కాలనీ ఇప్పల గుంపు గ్రామాలలో నాటు సారా నిర్మూలన అవగాహన కల్పించడంలో భాగంగా మణుగూరు డిఎస్పి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో మణుగూరు సిఐ సతీష్ కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారులు జాయింట్ ఆపరేషన్ మంగళవారం నిర్వహించారు. పగిడేరు గ్రామ పంచాయతీలో గల వలస ఆదివాసి గ్రామం ఇప్పల గుంపులో విస్తృత తనిఖీలు నిర్వహించి, ఆదివాసి గిరిజనులకు నాటు సారావలన కలిగే అనర్థాలను సిఐ సతీష్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పోలీసు సిబ్బంది ఎక్సైజ్ శాఖ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన లయన్స్




**పాలకుర్తి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** వేసవి కాలం లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పాలకుర్తి రాజీవ్ చౌరస్తా లో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు, ముఖ్యఅతిథిగా పాలకుర్తి సబ్ ఇన్స్పెక్టర్ లింగారెడ్డి ప్రారంభించారు, అనంతరం మేడారం పరిశుభ్రం గురించి వాటి వల్ల కలిగే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు వీరమనేని సోమేశ్వరరావు, బజ్జూరి వేణుగోపాల్, పన్నీరు సారంగపాణి, అబ్బాస్ అలీ,తాళ్ల పెల్లి ఉప్పలయ్య, దేవసాని కృపాకర్, చిదురాల మహేందర్, క్లబ్ కార్యదర్శి జోడు యాకన్న, క్లబ్ కోశాధికారి గజ్జి సంతోష్ కుమార్,బొనగిరి సాగర్, బైరు భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు పంటకు నష్టపరిహారం మంజూరు

- మిచాంగ్ తుపాను వలన 698.82 హెక్టార్లో పొగాకు పంటకు నష్టం
- హెక్టార్ కు పదివేల రూపాయలు చొప్పున 772 మంది రైతులకు ఊరట

**కోరుకొండ, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** మిచాంగు తుఫాను వలన నష్టపోయిన పొగాకు రైతులకు నష్టపరిహారం మంజూరు అయిందని తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. మంగళవారం టొబాకో బోర్డు నుండి జారీ అయిన ఉత్తర్వులకు సంబంధించిన విషయాలను ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ నియోజకవర్గంలో 980 హెక్టార్లలో పొగాకు పంట వేయడం జరిగిందని గత ఏడాది వచ్చిన మీచాంగ్ తుపాను వలన 698.2 హెక్టార్లలో పొగాకు పంట పూర్తిగా నష్టం వాటిలిందన్నారు. ఆ సమయంలో రైతులతో కలిసి నష్టపోయిన పొగాకు పంటలను పరిశీలించడం జరిగిందని ఈ విషయాన్ని టూబాకో బోర్డు చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లి రైతుల ఆవేదనను మరియు వారికి కలిగిన నష్టాన్ని వివరించడం జరిగింది అన్నారు. దీనిపై తక్షణమే స్పందించిన టూబాకో బోర్డ్ చైర్మన్ గరికపాటి యశ్వంత్ ఆదేశాల మేరకు టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించడం జరిగిందన్నారు. అనంతరం రైతులతో సమావేశం అయ్యి జరిగిన నష్టాన్ని టొబాకో బోర్డు చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో కనీవిని ఎరుగని రీతిలో వర్జీనియ పొగాకు పంటకు నష్టపరిహారం



అందించడం ఇదే మొదటిసారి అని దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా 772 మంది రైతులకు లబ్ధి చేకురిందన్నారు. గత టిడిపి ప్రభుత్వం వ్యవసాయం దండగ అంటూ రైతులను నిర్లక్ష్యం చేసిందని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు పెద్ద పీఠం వేస్తూ రైతులకు కష్ట సమయంలో ఈ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. రైతులు తమ పండించే పంటలకు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని రైతులకు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సూచించారు. ఈ సందర్భంగా తక్షణమే స్పందించి రైతులకు నష్టపరిహారం అందించిన టొబాకో బోర్డు చైర్మన్ గరికపాటి యశ్వంత్ కు ఈ.డి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**గంభీరావుపేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల కళాశాలలో 11వ వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. అతిథులుగా నాగంపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బాల ఎల్లయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంటి గంగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోరంటాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు గంభీరావుపేట ప్రధానోపాధ్యాయులు పద్మాదేవి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎర్ర సత్యనారాయణ వర్జునాయక్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇప్పటివరకు 23 మంది విద్యార్థులు బాసర ఐఐటీలు సీట్లను సాధించారని ప్రతి సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణతతో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తీర్ణత పొందుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయ బృంద సహకారంతో ఈ సంవత్సరం పాఠశాల పీఎం శ్రీ కి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత అభివృద్ధికి పట్టుదలతో కృషి చేస్తున్న




అధ్యాపక బృందాన్ని అభినందించారు. వచ్చే పదవ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ ఆటలు విద్యావిషయక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## త్వరలో ఎస్ వి కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### విద్యార్థుల సంఘం కోర్ కమిటీ సమావేశం

**సూర్యాపేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** సూర్యాపేటలోని ఎస్వీ కళాశాల అధ్యాపక సిబ్బందితో పూర్వ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కళాశాలకు సంబంధించిన పలు విషయాలను చర్చించారు. ముఖ్యంగా ఎస్వీ కళాశాలలో పూర్వ విద్యార్థులు సమావేశం ఏర్పాటుపై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి వద్దానం శ్రీనివాస్ మరియు సిబ్బందితో ఆయన మాట్లాడారు. నెలరోజుల గడువుతో ఎస్వీ కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమావేశాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా ఒక నిర్ణయానికి వచ్చారు. సమావేశానికి ముందు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కర్నాటి కిషన్, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, ఎస్వీ కళాశాల పూర్వ అధ్యక్షులు బండారు ధనుంజయ్, నంద్యాల దయాకర్ రెడ్డి, ఎం.వీరన్న, పసుపులేటి వేణు, జోగేశ్వర్, ఉపాధ్యక్షులు పటేల్ నరసింహారెడ్డి, వి ఎన్ ఆర్ మూర్తి, కోశాధికారి రాఘవ, సీనియర్ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, అక్కిరాజు దుర్గాప్రసాద్ తదితర ముఖ్యులతో అతి త్వరలో కోర్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా సూచనప్రాయంగా నిర్ణయించారు. కళాశాల అభివృద్ధి లక్ష్యంగా పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించాలని, కళాశాల ఆవిర్భావం నుంచి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులందరూ సమ్మేళనానికి హాజరయ్యేలా



విస్తృత ప్రచారం నిర్వహిస్తే సబబుగా ఉంటుందని అధ్యాపక సిబ్బంది తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఉప్పు సత్యనారాయణతో పాటు ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశ్వర్లు, వద్దానం శ్రీనివాస్, జటంగి కృష్ణయ్య, సురేష్, అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

### ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి

**మోత్కూరు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)మోత్కూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పదవ తరగతి టాలెంట్ టెస్ట్ కి ముఖ్య అతిధిగా స్థానిక ఎస్ఐ ఏంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి హాజరై టాలెంట్ టెస్ట్ పేపర్ ను విడుదల చేసి మాట్లాడారు.రానున్న వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచిగా పరీక్షలు రాసి విద్యార్థుల్లో ఉన్న భయాన్ని విడనాడి పరీక్షలు మంచిగా రాసి భవిష్యత్తులో మంచి లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు.అనంతరం జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో టాలెంట్ టెస్ట్ లు నిర్వహించి,విద్యార్థుల భవిష్యత్తుకు నిరంతరం ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ మాట్లాడారు.రానున్న వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వని కోరారు.ఈ కార్యక్రమంలో




ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్షులు ఇంజ ప్రశాంత్,సెయింట్ ఆన్స్ ప్రిన్సిపాల్ మరియన్న, సెక్రెట్ హార్ట్ హైస్కూల్ టీచర్ భాస్కర్,లిటల్ ఫ్లవర్ హై స్కూల్ టీచర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## రాంగ్ రూట్ లో ప్రయాణం



**గోల్నాక, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గోల్నాక చౌరస్తాలో ద్విచక్ర వాహనాదారులు రాంగ్ రూట్లో వెళ్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. యు దూరంగా ఉండడంతో ద్విచక్ర వాహనదారులు రాంగ్ రూట్లో గోల్నాక బ్రిడ్జి వైపు వెళుతూ ఒకరికొకరు ఢీకొంటూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ చౌరస్తాలో ట్రాఫిక్ కానిస్టేబుల్ ఒకరూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ వాహనదారులు రాంగ్ రూట్లో వెళ్లకుండా చర్యలు తీసుకోవడం లేదని, దీంతో ప్రతిరోజు ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ద్విచక్ర వాహనదారులు గాయపడుతున్నారని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీస్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పోలీస్ స్టేషన్ ముందు.. మురికి నీటి పరుగు



**అంబర్ పేట్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** అంబర్ పేట పోలీస్ స్టేషన్ ముందు గత కొన్ని నెలలుగా డ్రైనేజీ మురుగు పొంగిపొర్లుతూ ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్న జలమండలి డ్రైనేజీ విభాగం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ ప్రాంతంలో ఏడాదికి 12 నెలలు డ్రైనేజీ పొంగి మురుగు నీరంతా రోడ్లపై ఏరులై ప్రవహిస్తుంది. మురుగు కంపుతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులుచర్యలు తీసుకుని సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## సైన్స్ టాలెంట్ లో అభిజ్ఞకు ప్రథమ స్థానం

### అభినందించిన జిల్లా విద్యాధికారి రమేష్



**గంభీరావుపేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని అభిజ్ఞ మంగళవారం రోజున జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్టులో జిల్లా ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. రాష్ట్రస్థాయికి ఎంపికైంది. జిల్లా విద్యాధికారి రమేష్ చేతుల మీదుగా జ్ఞాపిక ప్రశంసా పత్రం అందుకుంది. విద్యార్థి అభిజ్ఞను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అబ్దుల్ రహీంకు కొండూరు పరామర్శ

**గంభీరావుపేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండల టి యు డబ్ల్యు జె హెచ్ 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీం కు ఇటీవల కంటి ఆపరేషన్ కావడంతో మంగళవారం టేస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పరామర్శించారు.ఈ సందర్భంగా కంటి ఆపరేషన్ చేయించు కోవడంపై ఆరా తీశారు. వీరితోపాటు సేస్ డైరెక్టర్ నారాయణరావు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్ శేఖర్ గౌడ్ పిట్ల శ్రీనివాస్ బండ రమేష్. మాజీఎంపిటిసి ఎగదండి స్వామి పాల్గొన్నారు.



# జాతరకు భక్తులు సహకరించాలి

- సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా
- సమ్మక్క సారలమ్మ జాతర కి పటిష్టమైన భద్రత ఏర్పాట్లు
- ఏసీపీ ఎం.రమేష్

**గోదావరిఖని, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా భక్తులు సహకరించాలని ఏసీపీ ఎం.రమేష్ సూచించారు. మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి చేతన ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని గోదావరి వద్ద సమ్మక్క సారలమ్మ జాతర భద్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన బందోబస్త్ ఏర్పాట్లపై అధికారులతో, సిబ్బందితో మాట్లాడి వారికి ఆదేశాలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర దృష్ట్యా భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా జాతర సందర్భంగా ఏసీపీ -02, సీఐ లు - 06, ఎస్ ఐ లు 23, ఏఎస్ ఐ హెడ్ కాన్స్టేబుల్ లు - 23, కాన్స్టేబుల్ లు -28, మంది, హోం గార్డ్స్ 27, సింగరేణి ఎస్ అండ్ పీసీ -48, ఎన్సీసీ క్యాండెట్స్ 29 మొత్తం 185 అధికారులు, సిబ్బంది, 12 స్పెషల్ పార్టీ సిబ్బంది తో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జాతర ప్రాంగణంలో, జాతర మొత్తం 55 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జాతర మొత్తాన్ని సీసీటీవీ



కెమెరాల పర్యవేక్షణలో ఉంచాం అన్నారు. మహిళ భద్రత కోసం మహిళ పోలీసు సిబ్బందిని, షీ టీమ్స్ ను, క్రైమ్ జరగకుండా మఫ్టీ టీమ్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు సంతోషంగా గడపాలని అన్నారు. క్యూ లైన్స్ పాటించాలి బారికేడ్స్ దాటుకి రావద్దు అన్నారు. భక్తుల వాహనాల కోసం ప్రధాన రహదారి ఎంట్రీ పాయింట్ లెఫ్ట్ సైడ్ మాత్రమే పార్కింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వాహనాలను జాతర లోపలికి అనుమతించ బడవని, రోడ్ పైన వాహనాలను పెడితే అట్టి వాహనమును టోయింగ్ వాహనంతో పోలీస్ స్టేషన్ తరలించి సీజ్ చేయబడునన్నారు. వాహనమును నడిపే వ్యక్తి మద్యం సేవించి నడిపితే అట్టి వాహనమును సీజ్ చేసి కేసు రిజిస్టర్ చేయబడునని, నడవడానికి ఇబ్బందిగా ఉన్న వారికి,వృద్దులకు, వికలాంగుల కోసం సపరేట్ క్యూ లైన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, గోదావరి నది నీటితో లోతుగా ఉన్నది కావున స్నానాలకోసం భక్తులకు ఏర్పాటు చేయబడిన ఘాట్ ల వద్దనే స్నానాలు చేయాలని, పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసర సమయాల్లో పోలీసు కంట్రోల్ రూమ్ ద్వారా పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే గోదావరిఖని ఏసీపీ రమేష్ 8712656515, సీఐ గోదావరిఖని టూ టౌన్ 8712656520, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ 87126 56516,లేదా డయాల్ 100 కు ఫోన్ చేయవచ్చు. పోలీస్ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలి, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించవద్దు, గొడవలు. తగాదాలు పెట్టుకోవద్దు అని అన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. భక్తులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని జాతరని ఆనందించాలి, తిరిగి గమ్య స్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని ఏసీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, సిసియస్ ఏసీపీ వెంకటస్వామి, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఇన్స్పెక్టర్, వేణు గోపాల్, ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగంపై మహిళలకు శిక్షణ

### సర్టిఫికెట్లు బ్యాగులు అందజేత




**డోర్నకల్, ఫిబ్రవరి 20( నిఘా న్యూస్):** నిరుద్యోగ మహిళలకు అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని మండలంలోని గొల్లచర్ల శ్రీ సాయి గార్డెన్స్‌లో మహబూబాబాద్ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధి, శిక్షణ డైరెక్టరేట్ నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ సంకల్ప్ పథకాన్ని అమలులో భాగంగా అవగాహన శిక్షణ కార్యక్రమం మంగళవారం ఏపీపీసీ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి రామకృష్ణ హాజరై మాట్లాడుతూ నిరుద్యోగ మహిళలు ఎంప్లాయిమెంట్ కార్డు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు ఈ లాంటి శిక్షణ కార్యక్రమాలను ఉపయోగంచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి బ్యాగు, సర్టిఫికెట్ అందించారు. కార్యక్రమంలో జేఎస్ఎస్ డైరెక్టర్ కాజా మసీదున్, ఏపీపీ సి ప్రతినిధులు నసీర్ సిద్ధికి కోటేష్ జిల్లా కోఆర్డినేటర్ షఫీ ఉర్రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లతో ప్రాణాలకు ముప్పు

### కొత్త విద్యుత్ వైర్లను ఏర్పాటు చేయండి

### తండా వాసులకు తప్పని తిప్పలు

### సెస్ అధికారుల పర్యవేక్షణ కరువు



**గంభీరావుపేట, ఫిబ్రవరి 20(నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామ తండాలో గత కొన్ని రోజులుగా కరెంటు స్తంభాలపై విద్యుత్తు వైర్లు చెడి పోవడంతో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది. ప్రజలకు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. అసలే వేసవి కాలం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఇళ్లల్లో ఉండలేని పరిస్థితులు. పలుమార్లు ఇట్టి విషయాన్ని సెస్ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని ఏమి చేయాలో తెలియక ప్రజలు సెస్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు లేని కారణంగా ఇళ్లల్లో ఉండలేని పరిస్థితులు, ఎదుర్కొంటున్నామని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెస్ అధికారులు స్పందించి సక్రమంగా విద్యుత్ సరఫరా చేసేందుకు నూతన విద్యుత్ వైర్లను వేయాలని తండావాసులు కోరుతున్నారు.

## ఇంటి పన్ను చెల్లింపులో రాయితీ కల్పించాలి



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళ వారం మొయినాబాద్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు హజరైయ్యారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. రంగారెడ్డి జిల్లా ఐఎన్‌టియూసీ అధ్యక్షులు, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.ధనుంజయ్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబును కలిసి పూలబోకే అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. జీహెచ్‌ఎంసీలోని ఇంటి పన్నులలో సబ్సిడీని ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం తరపున వారి దృష్టికి తీసుకువెళ్లి పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సికిందర్‌గూడలో అక్రమ లేఅవుట్ కూల్చివేత



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** అక్రమంగా నిర్మాణాలు చేపడితే వాటిని గుర్తించి కూల్చివేయడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర వెల్లడించారు. కార్పొరేషన్ పరిధిలోని సికిందర్‌గూడలోనీ సర్వే నెంబర్ 14,15, 16లలో అక్రమంగాఏర్పాటుచేసిన లేఅవుట్‌ను గురువారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది కూల్చి వేశారు. పోలీసుల బందోబస్తుతో లేఅవుట్ ప్రహరీ గోడ, డ్రైనేజీ లైన్,రోడ్లను తొలగించారు. ఈ సందర్భంగా కమీషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. సికిందర్‌గూడ సర్వే నెంబర్ 14,15,16లలో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు చేశారన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ అధికారులు,భారీ పోలీస్ బందోబస్తుతో అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వాటిని కూల్చివేస్తామని అలాగే వారిపై చట్టరిత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జీహెచ్‌ఎంసీ ఖజానాను ఖాళీ చేశారు

### గత ప్రభుత్వ తీరుపై కార్పొరేటర్ రజిత మండిపాటు



**ఉప్పల్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** జీహెచ్‌ఎంసీని ఆదుకోవాల్సిన గత రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీయించిందని ఉప్పల్ కార్పొరేటర్ రజిత ఆరోపించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న బల్దియాను నేడు అప్పులకుప్పగా మార్చిందన్నారు. మంగళవారం జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ రజితా రెడ్డి మాట్లాడారు. 2014 కు పూర్వం జీహెచ్‌ఎంసీకి ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉండేవని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి ఏటా బల్దియాకు రూ.400 కోట్లకు పైగా నిధులను ఇచ్చేదన్నారు. కానీ ఇప్పుడు జీహెచ్‌ఎంసీ రూ.7,155 కోట్ల అప్పుల పాలైందన్నారు. 9 ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేటాయింపులు మాత్రమే చేస్తున్నారు తప్ప నిధులు మాత్రం విడుదల చేయడం లేదన్నారు. విడుదల చేసిన కొన్ని నిధులకు పొంతన లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ భవనాల నుంచి రావాల్సిన ఆస్తి పన్నులను సైతం చెల్లించలేదన్నారు. దీంతో జీహెచ్‌ఎంసీ పరిస్థితి ఏ విధంగా తయారు అయిందో అర్థం చేసుకోవచ్చున్నారు. 2020 -21 ఆర్థిక సంవత్సరంలో రూ.5380 కోట్ల బడ్జెట్‌కు పాలక మండలి ఆమోదించిందన్నారు. దీన్ని రివైజ్ చేసిన అధికారులు రూ. 5,500కు పెంచారని గుర్తు చేశారు. కానీ దీనిలో కేవలం రూ.2,170 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ రూ.4,534 కోట్లు ప్రతిపాదించగా ఖర్చు చేసింది మాత్రం కేవలం రూ.3,350 కోట్లేనన్నారు. అదే విధంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.6,224 కోట్లు, 2023-24లో రూ.4,534 బడ్జెట్‌ను పెట్టినట్టుగా గుర్తు చేశారు. నేడు అభివృద్ధి పనులకు కూడా అప్పుల చేయాల్సిన దుస్థితికి బల్దియాను తెచ్చారని దుయ్యబట్టారు.దుబారా ఖర్చులను తగ్గించుకోవాలని రజితాపరమేశ్వర్‌రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత 9 ఏళ్లల్లో రూ.1,776 కోట్లు మాత్రమే ఇవ్వగా అందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా కేవలం రూ. 360 కోట్లేనన్నారు. మిగతా వివిధ రూపాలలో అప్పులు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. నేడు చేసిన పనులకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే పరిస్థితి లేదన్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్లు బల్దియా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఈ తరహా బిల్లులు సుమారు రూ.వెయ్యి కోట్లకు పైగానే ఉంటుందన్నారు. ఈ పరిస్థితి మంచిది కాదన్నారు. అన్ని రకాల అభివృద్ధి పనులు ఆగిపోయాయన్నారు. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ అప్పుల భారం నుంచి బయట పడి అభివృద్ధి వైపు దృష్టి పెట్టాలని సూచించారు.

# వైసిపికి క్రైస్తవ సమాజం హెచ్చరిక

### వచ్చే ఎన్నికల్లో సర్కార్ కు బుద్ధి చెబుతాం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో క్రైస్తవుల మీద దాడులు జరుగుతున్నాయి అని విశాఖ స్వచ్ఛంద క్రైస్తవ సమాజం ప్రతినిధి హనీ జాన్సన్ ఆందోళన వ్యక్తం చేశారు. జీ వీ ఎం సీ గాంధీ విగ్రహం వద్ద సమాజం ఆధ్వర్యంలో మంగళ వారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల తో ఇక నుంచి తెల్లని దుస్తులు ధరించము అని బలవంతంగా రాయించుకున్నారు అని తెలిపారు. తాళ్ళ పాలెంలో క్రైస్తవుల మీద దాడి చేయించారు. రాంబిల్లి లో ఒక చర్చిని కాల్చారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రాష్ట్రంలో మైనారిటీల మీద దాడుల నిరోధక చట్టం చేయాలి ఆస్తుల భద్రతకు కూడా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కాజునూరులో చర్చి లో ప్రార్థనలు చేస్తుంటే దాడులు చేయడం వల్ల ప్రార్థనలకు ఆటంకం కలుగుతుంది అన్నారు. క్రైస్తవులకు రక్షణ కల్పించాలి అని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. విశాఖలో 20 ఏళు గా స్మశానం కోసం పోరాటం చేస్తున్నాము అని గుర్తు చేశారు. క్రిస్ట్ చర్చ్ ఫాస్టర్ మోకాన్ అనిల్ పాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో విభజించి పాలించు విధానం కొనసాగుతుంది. విశాఖలో ఐదు వేల చర్చులు వున్నాయి. విశాఖలో క్రైస్తవులకు 20 లక్షల ఓట్లు వున్నాయి. తాము మైనారిటీ కాదు అని పేర్కొన్నారు. ఇండిపెండెంట్ గా రంగంలోకి దిగి సత్తా చూపిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమాజం ప్రతినిధి వి.కే.జేమ్స్, ఓ బి సీ సి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.హనీ జాన్సన్, నజిరీన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.జోసెఫ్ ప్రకాష్, ఆర్ కె పి రాష్ట్ర అధ్యక్షుడు కే.ఈశ్వర్ దానియేలు, వి.కే.జేమ్స్ అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

## నేడు విశాఖ శారదా పీఠానికి జగన్ రాక



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం విశాఖలో పర్యటించ నున్నారని ముఖ్యమంత్రి అదనపు వ్యక్తిగత కార్యదర్శి కె.నాగేశ్వర్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా జగన్మోహన్ రెడ్డి ఉదయం 10:20 గంటలకు గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి 11:20 గంటలకు విశాఖ చేరుకుంటారని అక్కడ నుండి రోడ్డు మార్గంలో 11:40 గంటలకు పెందుర్తి లోని శారదా పీఠం చేరుకుంటారని అక్కడ ఏర్పాటు చేసిన విశాఖ శ్రీ శారదా పీఠం రాజ శ్యామల అమ్మవారి దర్శనంలో పాల్గొంటారని అనంతరం 12:40 గంటల అక్కడి నుండి బయలుదేరి విశాఖపట్నం విమానాశ్రయం చేరుకుని మధ్యాహ్నం 1:00 గంటలకు విశాఖపట్నం ఎయిర్పోర్ట్ లో బయలుదేరి 1:50 గంటలకు గన్నవరం ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారని ఆయన ప్రకటనలో తెలుపారు.

## ఆదర్శనగర్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** విశాఖ తూర్పుని యోజకవర్గం 17 వవార్డు ఆదర్శ్ నగర్ కాలనీలో మంగళవారం నూతన సామాజిక భవనం నిర్మాణం కొరకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం 25లక్షల రూపాయలు ఎంపి నిధులతో విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ కార్పొరేటర్ గేదల లావణ్య తో కలిసి నిర్వహించారు. అనంతరం వార్డులో పర్యటించి స్థానికంగా ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకొని వాటిని కూడా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి ఏఈ రాజశేఖర్, వర్క్ ఇన్స్పెక్టర్ లు రాంబాబు, మనోహర్ విశాఖ మాజీ మార్కెటింగ్ డైరెక్టర్ పిల్లా సత్యవతి, నీలా రెడ్డి,కాళ్ళ వరహాలు,జీవీఎంసీ సిబ్బంది గ్రామపెద్దలు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, కన్వీనర్లు పాల్గొన్నారు.

# లోటస్ పాండ్ పాఠశాల వార్షికోత్సవం




**జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని స్థానిక ఎం పి ఆర్ గార్డెన్స్ లో లోటస్ పాండ్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ డా.పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు జీవన నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. తల్లితండ్రులు కూడా వారికి ఎన్ని పనులు ఉన్న కొంత సమయాన్ని పిల్లలతో కూడా గడుపుతూ ఉన్నట్లయితే తల్లిదండ్రులపై సమాజంపై అవగాహన కలుగుతుందని అన్నారు. దీంతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తోడ్పడుతుంద న్నారు.. విద్యార్థులకు రానున్న విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన విద్యను అందించుటకు రెసిడెన్షియల్ అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. అనంతరం పాఠశాలలో ప్రీ ప్రైమరీ పూర్తి చేసుకున్న యూకేజీ విద్యార్థులకి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ని చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు అందించారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు, పాఠశాలలో అత్యధిక హాజరు శాతం ఉన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకట్టుకునేలా ప్రదర్శించారు. కేరళ రాష్ట్రపు కలాయిరిపట్టు, రైతుల పైన రూపొందించిన మైం షో, పేరెంట్స్ పై రూపొందించిన స్కిట్స్, వివిధ పాటలపై విద్యార్థుల నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాస్ రావు, దయాకర్ రావు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ధర్మారం లయన్స్ కు అవార్డుల పంట




### అవార్డు గ్రహీతలు తన్నీరు రాజేందర్, ఎల్లారెడ్డి

**ధర్మపురి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** నియోజక వర్గంలోని ధర్మారం లయన్స్ క్లబ్‌కు మూడు అత్యుత్తమ పురస్కర అవార్డులు రావడం అభినందనీయం. ధర్మారం లయన్స్ క్లబ్,ధరణి మహిళా క్లబ్‌కు అవార్డులు రావడం హర్షినియం. బెస్ట్ రీజియన్, జోన్ చైర్మన్లు గా సామ ఎల్లారెడ్డి, తన్నీరు రాజేందర్ కు ప్రతిభా పురస్కారాలు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 జి ద్వారా అత్యుత్తమ సేవలు అందించినందుకు ధర్మారం లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట పండింది. 2022, 2023 సంవత్సరానికి గాను బెస్ట్ రీజియన్ చైర్మన్ గా సామ ఎల్లారెడ్డి,బెస్ట్ జోన్ చైర్మన్ గా తన్నీరు రాజేందర్ అవార్డులు అందుకున్నారు. ఉమ్మడి అదిలాబాద్ కరీంనగర్ జిల్లాలో విస్తరించి ఉన్న 320జి పరిధిలో మంచి సేవలు అందించినందుకు మంచిర్యాలలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. ప్రస్తుత గవర్నర్ అనుమండ్ల రాజిరెడ్డి, ఇమిడియట్ ఫాస్ట్ గవర్నర్ రిక్కల నారాయణరెడ్డి,ఫస్ట్ వైస్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు,సెకండ్ వైస్ గవర్నర్ సింహరాజు కోదండ రాములు,పి డి జి అనంతుల శివప్రసాద్ అవార్డులను ప్రధానం చేశారు. బెస్ట్ రీజినల్ చైర్మన్ గా సామ ఎల్లారెడ్డి, బెస్ట్ జోన్ చైర్మన్ గా తన్నీరు రాజేందర్, బెస్ట్ డిస్టిక్ చైర్ పర్సన్ గా డాక్టర్ కామనీ శ్రీనివాస్ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. సేవా రంగంలో విశేష సేవలు అందించినందుకు ధర్మారం లయన్స్ క్లబ్ కు మూడు అవార్డులు రాగా ధరణి మహిళా క్లబ్ అవార్డులను సొంతం చేసుకుంది. వ్యక్తిగత విభాగంలో జిల్లా బెస్ట్ సెక్రెటరీగా ఇప్ప మల్లేశం అవార్డు అందుకోగా,అత్యుత్తమ సేవలకు గాను అప్పటి అధ్యక్షులు ఎలగందుల అశోక్, కోశాధికారి దాడి భూమయ్యకు వ్యక్తిగత అవార్డులు లభించాయి. 2016లో ప్రారంభమై కేవలం 8 ఏళ్లలోనే అత్యుత్తమ ప్రగతి సేవా రంగంలో అందించడం ద్వారా గ్రామీణ క్లబ్ గా ధర్మారం లయన్స్ క్లబ్ కు, ధరణి మహిళా క్లబ్ కు అవార్డులు రావడం విశేషం. అత్యుత్తమ సేవలు అందించిన లయన్స్ క్లబ్ సభ్యులను పలువురు ప్రశంసించారు.


## ట్యాక్స్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోండి

### మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** రోజు రోజుకు సర్కిల్ ట్యాక్స్ ఇన్స్పెక్టర్ల ఆగడాలకు మీతి మీరిపోతున్నాయని హద్దు అదుపు లేకుండా పోతుందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత రెండు రోజులుగా జరుగుతున్న జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశాల్లో మంగళవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో రెవెన్యూ విభాగం అధికారుల పనితీరు అస్తవ్యస్తంగా ఉందన్నారు. బడా ఇండస్ట్రీస్ లిమిటెట్ సంస్థల ప్లింత్ ఏరియాను బట్టి కాకుండా ఇష్టాను సారంగా పన్నులను విధించడం జరుగుతుందన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ పారిశ్రామిక వాడలోని అంకిత్ ఫుడ్స్,బాదం ఫుడ్స్,రవి ఫుడ్స్, పాయల్ ఫుడ్స్ తదితర పరిశ్రమల ట్యాక్స్ అసిస్మెంట్ విధానంలో చాలా తేడాలు ఉన్నాయన్నారు. సరైన సమయంలో రివైస్ చేయకుండా,టాక్స్ ఇన్స్పెక్టర్ ఎస్ఎఫ్‌టికు సరైన ట్యాక్స్ వేయకుండా మామూలు టాక్స్ వేయడం జరుగు తుందన్నారు. అలాగే ఇంజనీర్ సెక్షన్‌లోపెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టర్ బిల్లులను సకాలంలో విడుదల చేయాలని మేయర్‌ను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

## గిరిజన హాస్టల్ ను సందర్శించిన నేతలు



**పాలకుర్తి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండలం చేన్నూరు గిరిజన బాలుర వసతిగృహము ను సందర్శించారు,పాలకుర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి హాస్టల్లోఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతమైన ఆహారం అందించడం లేదు నిద్రపోవడానికి సరిగ్గ బెడ్ షీట్లు లేవన్నారు. వాడెన్ అందుబాటులో ఉండడం లేదు కనీసం హాస్టల్‌లో ఉన్నటువంటి 20మందికి విద్యార్థులకు మంచినీళ్లు సౌకర్యం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కిసాన్ నాయక్ గుగులోతు యాకు నాయక్ బాధవత్ సురేష్ నాయక్ తదితర బంజారా నాయకులు పాల్గొన్నారు.

# మంథనిలో గ్రంథాలయం ప్రారంభం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**గోదావరి ఖని, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ తమ లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంథని మండలం నాగారం గ్రామ పంచాయతీలో పౌర పఠన మందిరం (లైబ్రరీ) ను అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఒక కుటుంబ జీవన విధానాన్ని విద్య మారుస్తుందని, కుటుంబం లో ఒక సభ్యుడు బాగా చదువుకొని మంచి స్థాయికి చేరుకుంటే, సమాజంలో చాలా మందికి స్ఫూర్తి అవుతాడని, తమ కుటుంబం సైతం విద్యపై శ్రద్ధ పెట్టిన కారణంగా మంచి స్థితిలో ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరికి చదువు కునేందుకు వీలుగా సమానమైన అవకాశాలు కల్పించే దిశగా



ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ నిర్దేశిత లక్ష్యసాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడం చాలా ముఖ్యమని, ముఖ్యమైన సమయంలో తప్పు నిర్ణయాలు తీసుకోవడం వల్ల మన జీవితం సంపూర్ణంగా మారిపోయే ప్రమాదం ఉందని కలెక్టర్ తెలిపారు. నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన పౌర పఠన మందిరాన్ని గ్రామంలోని నిరుద్యోగ యువతీ, యువకులు, విద్యార్థులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని, త్వరలో అనేక ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీల భర్తీ జరుగుతుందని, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. మన జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యం సాధించి గొప్ప స్థాయికి చేరిన తర్వాత మన మూలాలను మర్చిపోవద్దని, మన కుటుంబం, మన గ్రామంలో ఇతరులు సైతం ఎదిగే విధంగా, మన గ్రామం మరింత అభివృద్ధి చెందే విధంగా మన వంతు తోడ్పాటు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండా శంకర్ ఎంపిడిఓ కే.శ్రీనివాస్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి జనార్ధన్, సంబంధిత అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

### జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



**గోదావరిఖని, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గోదావరి ఒడ్డున సమ్మక్క సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేశామని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం జాతరను సందర్శించారు. ఈ సందర్భంగా జాతర కమిటీ నాయకులు అదనపు కలెక్టర్ ను స్వాగతించి, శాలువాతో సత్కరించారు. అలాగే గద్దెలపై ఉన్న అమ్మ వార్లను అదనపు కలెక్టర్ దర్శించుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ మినీ మేడారంగా పేరు గాంచిన పారిశ్రామిక ప్రాంతంలోని సమ్మక్క జాతరను వైభవంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఎండోమెంట్ అధికారులకు, జాతర కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తహసిల్దార్ రమేష్, ఇండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఇండోమెంట్ ఇన్స్పెక్టర్ సుజాత, ఈఓ కాంతారెడ్డి, జాతర కమిటి శ్రేణులు శ్రీనివాసరెడ్డి, బంగారు రాజయ్య, మోహన్ రెడ్డి, కనకయ్య, పారుపల్లి రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్పై రోడ్డు ప్రమాదం

### నుజ్జునుజ్జయిన కారు,

### ఒకరు మృతి, నలుగురికి గాయాలు



**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** అతివేగంగా కారు నడపడంతో ప్రమాదవశాత్తు ఓర్,ఓర్,పై నుంచి కారు పల్టీ కోట్టి ఒకరు మృతి చెందగ మరో నలుగురు తీవ్ర గాయాల పాలైన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శేరిలింగంపల్లి ఇంద్రానగర్ ప్రాంతానికి చెందిన వంశీ(26) తన స్నేహితులు సాయికిరణ్,రాము, శ్రీశైలం,మధన్ కుమార్లతో కలిసి టిఎస్07హెచ్వై0518కారులో మంగళవారం తెల్లవారుజామున అప్పా జంక్షన్ నుంచి గచ్చిబౌలి వైపు వెళ్తున్నారు. మంచిరేవుల ఫారెస్ట్ టెక్ పార్కు సమీపం వద్దకు రాగానే అతివేగంగా ఉన్న కారు ఒక్కసారిగి పల్టీకోట్టింది.ఈ సంఘటనలో కారు నడుపుతున్న వంశీ అక్కడికక్కడే మృతి చెందాడు.కారులో ప్రయాణిస్తున్న మిగతా నలుగురికి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమావేశం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని మృతి చెందిన వంశీ మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌కు 200 జింకల తరలింపు

**కాకినాడ,ఫిబ్రవరి20(నిఘా న్యూస్):** కాకినాడ నాగార్జునసాగర్ ఫెర్టిలైజర్ అండ్ కెమికల్ ఫ్యాక్టరీ గ్రీన్ బెల్ట్ పార్కులో సెంట్రల్ జూ అథారిటీ ఆఫ్ ఇండియా అనుమతితో కొనసాగుతున్న జూ పార్కులో ఉన్న 200 జింకలలో మొదటి విడతగా 30 జింకలను నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కు తరలించినట్లు కోరంగి వన్యప్రాణి విభాగం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్.వరప్రసాద్ తెలిపారు. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఆంధ్ర ప్రదేశ్ ఉత్తర్వుల అనుసరించి జిల్లా అటవీ శాఖ అధికారిని ఎస్. భరణి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ టైగర్ పశు వైద్యులు అరుణ్ వెస్లీ, శ్రీ వెంకటేశ్వర జూపార్క్ తిరుపతి , ఇందిరా ప్రియదర్శిని జూ పార్క్ విశాఖపట్నం పశువైద్య బృందం ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన బొమా టెక్నిక్ ద్వారా వన్యప్రాణులను పట్టుకుని వాటిని తరలిస్తున్నట్లు తెలిపారు. వన్య ప్రాణులకు ఏ విధమైన ఒత్తిడి లేకుండా రిస్క్యూ చేసి తరలించే బొమా టెక్నిక్ పక్రియ ద్వారా వీటిని పట్టుకున్నట్లు తెలిపారు.

# మంత్రి పొన్నంపై అసత్య ప్రచారం



**జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** జమ్మికుంట పట్టణములోని మూడవ వార్డులో జరిగిన దాడిన కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వోడితల ప్రణవ్ తీవ్రంగా ఖండించారు. తప్పు ఎవరూ చేసినా తప్పే దాడి జరిగిన ఘటనపై పార్టీలకు అతీతంగా పోలీసులు సమగ్ర విచారణ జరిపి దోషి ఎవరైనా కటినంగా శిక్షించాలనీ చట్టం ముందు అందరూ సమానులే,చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుంది. సంబంధిత విషయంపై రాష్ట్ర రవాణా శాఖ,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని బద్నాం చేయడానికి,చేసేలా కొంత మంది సోషల్ మీడియాలో తప్పుడు వీడియోలు ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇలాంటీ అసత్య ప్రచారాలు ఎవరు చేసినా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటాము. దాడి లో గాయపడిన మల్లయ్యను స్వయంగా ఫోన్ ప్రణవ్ మాట్లాడారు. జరిగిన ఘటనపై పూర్తి విచారణ జరిపి న్యాయం జరిగేల చూస్తానని,గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరిన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో భూ కబ్జాలపై విచారణ చేపట్టే విధంగా అధికారులను కోరనున్నట్లు తెలిపారు. సంబంధిత విషయం పై రాష్ట్ర రవాణా శాఖ,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని బద్నాం చేయడానికి,చేసేలా కొంత మంది సోషల్ మీడియాలో తప్పుడు వీడియోలు ప్రచారం చేస్తున్నారు.సోషల్ మీడియాలో మంత్రి పై అసత్య ప్రచారాలు ఎవరు చేసినా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటారు. భూకబ్జాల విషయంలో మంత్రి పై అవాస్తవాలు, నిరాధారణ ఆరోపణలు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారిపై పోలీసులు దర్యాప్తు చేసి కేసులు నమోదు చేయడానికి కూడా వెనకాడరు. ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు.

# బృందావన్ కాలనీలో ఎమ్మెల్యే పర్యటన



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి, బృందావన్ కాలనీలలో జీహెచ్ఎంసీ, జలమండలి,విద్యుత్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్డు,డ్రైనేజీ, వీధి దీపాలు తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ అధికారులు ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి వెను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ప్రేమ్‌గౌడ్,యూత్ ప్రెసిడెంట్ రఘుయాదవ్,సరికొండ వెంకటేష్, రాముయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, అనువైన ప్రాంతాల్లో ఇప్పటికే పరిశీలించిన స్థలాల్లో అన్ని రకాల సాంకేతిక ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. జర్నలిస్టుల హౌసింగ్ స్కీంపై జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, హౌసింగ్ కమిటీ కన్వీనర్, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి. మణిరామ్, కమిటీ సభ్యులు, ఆయా మండలాల తహశీల్దార్లతో మంగళవారం వీఎంఆర్డీఏ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఇళ్ల స్థలాల మంజూరు, ఇతర అంశాలపై చర్చించారు.

ఈ క్రమంలో కమిటీ సభ్యులు పలు అంశాలపై సూచనలు అందజేశారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి అర్హులందరికీ వీలైనంత త్వరగా స్థలాలు కేటాయించాలని కోరారు.సమావేశంలో భాగంగా స్థలాల ప్రక్రియలో అనుసరించాల్సిన విధి విధానాలపై జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. జీవోలో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు తహశీల్దార్లకు మరొక సారి స్పష్టమైన నిర్దేశాలు జారీ చేయాలని, ప్రభుత్వ భూమి ఉన్న చోట తుది చర్యలకు ప్రపోజల్స్ పంపించాలని జాయింట్ కలెక్టర్ కు సూచించారు. సమావేశంలో అధికారులతో పాటు కమిటీ సభ్యులు కె. రాఘవేంద్ర రెడ్డి, బి. రవికాంత్, పి.ఎ. రావు పాల్గొనగా వర్చ్యువల్ విధానంలో ఆయా మండలాల తహశీల్దార్లు పాల్గున్నారు.

## పవన్ కళ్యాణ్... నన్ను ఏమి పీకలేక పోయారు

- భూ కబ్జాలకు పాల్పడినట్లు రుజువు చేస్తే రాజకీయాల నుండి తప్పుకుంటాను
- లోకేష్ కు ముద్ద పప్పు, రిటర్న్ గిఫ్ట్ చూపించిన మంత్రి అమర్నాథ్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** టీడీపీ యువనేత నారా లోకేష్‌కు మంత్రి గుడివాడ అమర్నాథ్ ఛాలెంజ్ విసిరారు. అవినీతి చేసినట్టు కానీ, భూ అక్రమణలకు పాల్పడినట్టు నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తాను అంటూ సవాల్ విసిరారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన మంత్రి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నన్ను ఏమీ పీక లేకపోయారు. అడ్డ దారిలో రాజకీయాలు చేస్తున్న నువ్వెంత. పూరి గుడిసె నుంచి రాయల్ ప్యాలెస్‌లోకి ఎలా ఎదగగలిగావో చెప్పగలవా లోకేష్ అన్నారు. అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే 420. అటువంటి వ్యక్తిని పక్కన పెట్టుకుని నన్ను విమర్శిస్తారా, అతని పై 420 కేసులు వేసినది మీరే, నేను పాలు తాగి పెరిగితే, ఆ మాజీ ఎమ్మెల్యే గోవింద్ సారా తాగి పెరిగాడు. సారా కాసుకుని పెరిగిన వారు అందరూ నన్ను విమర్శిస్తారా, శంఖారావం అని పలకడం కూడా తెలియని మొద్దు లోకేష్. నాకు గిప్ట్ పపంటం కాదు. లోకేష్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తున్న అంటూ మట్టి కుండలో ముద్ద పప్పు, ఉప్పు, కారం కలిపి సిద్ధంగా వుంచాం. లోకేష్ తనంతట తానుగా వచ్చిన సరే లేకపోతే నేనే పంపిస్తాను. కనీసం చంద్రబాబు, లోకేష్‌లలో పౌరుషం, రోషం రావాలనే ఈ పప్పులో ఉత్తరాంధ్ర ఉప్పు, కారం కలిపాము వచ్చి తినాలని అన్నారు. నేను కష్టపడి క్రింది స్థాయి నుండి వచ్చిన వాడిని అన్నరు.రాబోయే ఎన్నికలలో వైసిపి విజయం తథ్యం అన్నారు.

# విశాఖ వాసులను ఆకట్టుకున్న మిలన్-2024






**విశాఖపట్నం, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** పలు దేశాల కు చెందిన నౌకాదళాల స్నేహపూర్వక, వృత్తిపరమైన పరస్పర చర్యను మెరుగుపరచడం తో పాటు సముద్రంలో బహుపాక్షిక భారీ బలగాల కార్యకలాపాలలో భాగంగా నిర్వహిస్తున్న మల్టిలేటరల్ నేవల్ ఎక్సర్‌సైజ్, (మిలన్)2024 యొక్క 12వ ఎడిషన్ హార్బర్ ఫేజ్ లో భాగంగా లో మంగళవారం సాయంత్రంబీచ్ రోడ్ లో నిర్వహించిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సముద్రం లో బాంబింగ్ తో ప్రారంభమైన ఈ ఎయిర్ డెమోనిస్ట్రేషన్ వేడుకలు పాంథర్ ఫార్మింగ్, హాక్ జెట్ విన్యాసాలు, చేతక్ హెలికాప్టర్ల ప్రదర్శనతో ఆద్యంతం అద్భుతంగా కొనసాగాయి. అంతేకాకుండా ఏ ఎల్ హెచ్ మార్క్ 3, యుహెచ్3హెచ్ వైమానిక విమానాల ప్రదర్శనతో కొనసాగాయి.

అనంతరం రెస్క్యూ ఆపరేషన్లకు వినియోగించే హెలికాప్టర్ల ను ప్రదర్శించారు. మార్కోస్ ద్వారా వేల అడుగుల ఎత్తు నుండి పారాషూట్ సహాయంతో జాతీయ పతాకాన్ని ఎగరవేయడం చూపరులను ఆకట్టుకుంది.

ఈ విన్యాసాలలో భాగంగా మీకు 29కే విన్యాసాలు చేతక్ హెలికాప్టర్ ప్రదర్శన, ఎంహెచ్60 అర్, పి8ఐ ప్రదర్శించారు. చివరిలో దేశంలోనే మొట్ట మొదటి సారిగా స్వదేసియంగా, నిర్మించిన తేజస్ విమానాల ప్రదర్శనతో ఎయిర్ డెమోనిస్ట్రేషన్ ముగిసింది. ఆకట్టుకున్న కవాతు, నృత్య ప్రదర్శన నేవీ చిల్డ్రన్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన కలర్స్ అఫ్ లైఫ్ నృత్య ప్రదర్సన తోపాటు సికేట్స్ విభాగానికి చెందిన 55 మంది బాలికలు చేసిన నేపాన్స్ ప్రజల మన్నలను అందుకుంది.

అనంతరం మిలన్ 2024లో పాల్గొనే దేశాల జెండాలతో ప్రారంభమైన కవాతు లో ఇండియన్ నేవీ ప్లట్రున్, ఇండియన్ నేవీ, ఇండియన్ ఆర్మీ బ్యాండ్,ఇండియన్ ఆర్మీ, ఇండియన్ ఎయిర్ ఫోర్స్, ఇండియన్ కోస్ట్ గార్డ్, సీ కాడెట్ కార్ప్స్, ఇండియన్ ఎయిర్ఫోర్స్ బ్యాండ్, నేషనల్ క్రెడేట్ కార్ప్స్, కోరుకొండ సైనిక్ స్కూల్, నేవీ వెటరన్స్, ఏపీ పోలీస్ బ్యాండ్, ఏపీ పోలీస్, ఏపీ స్పెషల్ ఫోర్స్, పాల్గొనగా అంతర్జాతీయ స్థాయిలో బంగ్లాదేశ్, ఇండియన్ నేవీల్ బ్యాంక్, ఫ్రాన్స్ నేవీ, ఇండోనేషియా, ఇరాన్, మలేషియా, మారిషస్, మయన్మార్, కోరుకొండ సైనిఫ్క్ స్కూల్ బ్యాండ్, రష్యా, సీషెల్స్, శ్రీలంక నావెల్ బ్యాండ్, శ్రీలంక నేవి, సీ కాడెట్ కాప్స్ బ్యాండ్, వియత్నం బృందాలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన లేజర్ షో ప్రేక్షకులను మంత్రముగ్ధులు చేసింది.

ఈ కార్యక్రమానికి తూర్పు నౌకాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పంధర్కర్, విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ అదనపు డిజిపి ఏ.రవిశంకర్ లు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ప్రధానమైన ఇంటర్నేషనల్ సిటీ పరేడ్ గురువారం జరగనుంది.

## తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డిపై హత్యాయత్నం

**ఒంగోలు,ఫిబ్రవరి20(నిఘా న్యూస్):** ఏపీ తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై కొందరు దుండగులు హత్యాయత్నం చేశారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై కత్తులతో దాడికి పాల్పడ్డారు. దుండగుల కత్తి దాడిలో తీవ్రంగా గాయపడ్డ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డికి తీవ్ర రక్తస్రావమైంది. ఆయనను చికిత్స నిమిత్తం ఒంగోలు సంఘమిత్ర ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఆయన పరిస్థితి విషమంగా ఉందని, ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారని సమాచారం. ఆర్థిక లావాదేవీల వివాదం కారణంగా మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై హత్యాయత్నం జరిగినట్లు వినిపిస్తోంది.

# పాపం ఆర్డీవోకు...

### కలం నిఘా విలేఖరి యాదగిరిపై మట్టి మాఫియా దాడి

# ఏమి తెలవదంట..!

- ఆధారాలు ఉంటే చూపించండి
- ఫిర్యాదులు చేసిన వారి పేర్లు ఎవరికి చెప్పను
- అక్రమ మట్టి తవ్వకాలపై జిల్లా అధికారుల దొంగాట
- స్థానిక ప్రజాప్రతినిధుల మౌనంపై అనుమానాలు
- మాకు ఎవరు ఫిర్యాదు చేయలేదన్న ఆర్డీవో

**సిద్దిపేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని కొండపాక, తిమ్మారెడ్డి పల్లి శివారు ప్రాంతాలలో ఉన్న సహజ వనరులైన గుట్ట యెనెలను జేసిబి యంత్రాలతో, తొలచి అక్రమ మట్టిని తరలిస్తున్న మండల రెవిన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమార్కులు గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా మట్టిని తోడేస్తున్న తోడేళ్లె సంచరిస్తూ మండలంలోని ఖనిజ సంపదలను కరగదీస్తున్న అక్రమార్కులతో ప్రభుత్వ ఆదాయానికి బారి గండి పడుతుందని ప్రజలు అంటున్నారు. ఈ ముఠాకు రాత్రి పగలు అనే తేడాలేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్నప్పటికి సంబంధిత రెవెన్యూ అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తుండ డంతో పలు అనుమానాలు తలెత్తుతున్నాయని ప్రజలు అంటున్నారు. ఇలా కొన్ని రోజులుగా మండల పరిధిలోని గ్రామాల శివారుల్లో అక్రమంగా మట్టిని తరలిస్తూ కోట్లకు పడగలెత్తిన వీరి అక్రమ మట్టి వ్యాపారం వద్దకు రాకుండా సంబంధిత అధికారులకు తాయిలాలను ఎరవేసి మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్ ప్రాజెక్టుల నుండి సాగునీటి కోసం పెద్దఎత్తున తవ్విన కాల్వ మట్టిని ఇరువైపులా సమీప ప్రాంతంలో గుట్టలవలె పోసిన మట్టిని కూడా అక్రమ వెంచర్లకు తరలించారు. అంతేకాకుండా యేనె గుట్టలను మొదలుకొని రాతి గుట్టల వరకు వదలని వీరికి, కొందరు బిఆర్ఎస్ నాయకులు, మరికొందరు రియల్ వ్యాపారస్తులు తోడై వారి అక్రమ మట్టి తవ్వకాలకు అండగా ఉంటున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. వారి రాజకీయ అంగబలంతో పోలీస్ మాటలను కూడా బేఖాతర్ చేస్తూ వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారని అంటున్నారు స్థానిక ప్రజలు.



ఈ అక్రమ మట్టి తవ్వకాలపై వరుస కథనాలతో ముందుకు పోతున్న కలం నిఘా దిన పత్రిక విలేకరిపై దాడికి పాల్పడి గాయపరిచారు. వీరి అక్రమ మట్టి తవ్వకాల తతంగాన్ని చూస్తున్న స్థానిక ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు సైతం పెదవి ఇప్పక పోవడతో గ్రామస్తుల్లో నాయకత్వంపై వ్యతిరేకతను పెంచుతుంది. కేవలం చైర్మన్ల పేరు చెప్పి గ్రామ సంపదను అడ్డదారిలో కొల్ల గొడుతున్న కోట్లాది రూపాయల గ్రామ ఖజానాకు గండికొట్టారని స్థానిక మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు ఆరోపించారు. ఇకనైనా వారిని అరికట్టకపోతే వారి అక్రమ తవ్వకాల ఆగడాలకు అంతులేకుండా పోయిందని వారు పేర్కొన్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు నాయకులు పట్టించుకోక పోతే గ్రామ పరిధిలో ఉన్న ఖనిజ సంపద కనుమరుగు కాక తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తపరిచారు.

### గజ్వేల్ ఆర్డీవో వివరణ..

ఇప్పటి వరకు అక్రమ మట్టి తవ్వకాల విషయం మా దృష్టికి రాలేదు, ఇకనుండి మా దృష్టికి తీసుకొచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచి, అక్రమ మట్టి తవ్వకాలను చేపడుతున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మేడారంలో నాలుగు రోజుల సెలవు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** ఆసియా ఖండంలోని ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరిగే సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజుల గిరిజన మహా జాతర సందర్భంగా ములుగు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, కళాశాలలకు ప్రభుత్వ కార్యాలయాలకు నాలుగు రోజులు అనగా ఈనెల 21వ, తేదీ నుండి 24వ తేదీ శనివారం వరకు సెలవు దినాలుగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వివిధ శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా జాతరకు వచ్చే వాహనదారుల కోసం ములుగు జిల్లాలోని జవహర్ నగర్ సమీపంలో గల టోల్గేట్ ను సైతం నిమిత్తం ఎత్తి వేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.



నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల కేంద్రంలోని ఉట్కూర్‌లో బీజేపీ విజయ్ సంకల్ప యాత్రలో ప్రారంభంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మండల రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డితో పాటు జితేందర్ రెడ్డి, డీకే అరుణ నాగురావ్ ఊట్కూర్ మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

– నారాయణపేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):

## తూతు మంత్రంగా కట్ట మరమ్మత్తులు


### ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ఇసుక మాఫియా చోద్యం చూస్తున్న అధికారులు





**గంభీరావుపేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలం మల్లుపల్లే గ్రామం నుండి సింగసముద్రంలోకి వెళ్లే (లోతు వాగు) వర్షాకాలంలో వర్షపు నీరు ఎక్కువ ప్రబావంగా రావటంతో కట్ట ఇరుకుగా ఉండడం వలన కట్ట తెగి పంట పొలల్లో చాలా ఎకరాల మేర ఇసుక మెటలు పెట్టి ప్రతి ఏటా రైతులు నష్ట పోతునే ఉన్నామని ప్రభుత్వం అదుకోలేదని ఇక్కడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏండ్ల తరబడి అధికారులకు స్థానిక నాయకులకు మొరపెట్టుకుంటే వాగుకు మరమ్మతు పనులు మొదలు పెట్టారు. కానీ పూర్తిస్థాయిలో పని చేయడం లేదని ఇక్కడి రైతులు మండిపడుతున్నారు. గుత్తేదారులు పైసలు దండుకోవడం కోసమే పాత కట్టకు కొత్త పూత వేసినట్టుగా పనులను నత్తనడకన కొనసాగుతున్నరనీ. వెంటనే ఉన్నత అధికారులు వాగు మరమ్మత్తుల పనులను పరిశీలించాలనీ ఇక్కడి రైతులు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా మరమ్మత్తుల సాకుతో శరవేగంగా ఇసుక లూటీ కొనసాగుతుంది. ఇసుక రవాణాపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు ఇచ్చిన పర్మిషన్ కు సమయపాలన లేకుండా పొద్దునక రాత్రి అనక ఇసుక మాఫియా అక్రమ రవాణా తో చెలరేగిపోతున్నారనీ. కొందరి జేబులు నింపుతూ ఒకటె ట్రాక్టర్ పర్మిషన్ తీసుకుని నాలుగు ట్రిప్పుల ఇసుక రవాణా చేస్తు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని పలువురు కొందరిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కట్ట మరమ్మతులను పర్యవేక్షించి, ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిందిగా ప్రజలు కోరారు.

## రంజీ ఆటగాళ్లకు బంపరాఫర్




**ఉప్పల్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** హైదరాబాద్ రంజీ ఆటగాళ్లకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రావు బంపర్ ఆఫర్ ప్రకటించారు. వచ్చే మూడేళ్లలో హైదరాబాద్ జట్టు రంజీ ట్రోఫీ ఎలైట్ టైటిల్ విజేతగా నిలిస్తే ప్రతి ఒక్క ఆటగాడికి బీఎండబ్ల్యూ కారు, కోటి నగదు నజరానా అందిస్తామని వెల్లడించారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఆయన ప్రకటించారు.

## కుక్కల కన్నా హీనంగా చూస్తున్న అధికారులు

- అధికారుల తీరుపై జిహెచ్ఎంసి కార్పొరేటర్ల ధ్వజం
- కనీసం ఫోను ఎత్తైనా సమాధానం చెప్పడం లేదు
- హాట్‌హాట్‌గా జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** రెండో రోజు జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం హాట్‌హాట్‌గా సాగింది. మంగళవారం ఉదయం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన బల్దియా సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సభలో కౌన్సిలర్లు ప్రజా సమస్యలను ఎకరువు పెట్టారు. హైదరాబాద్‌లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, కుక్కలు కరిసి జనాల ప్రాణాలు పోతున్నాయని.. అయినా పట్టించుకోరా అంటూ అధికారులను కార్పొరేటర్లు నిలదీశారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ తక్కువ, ఫంక్షన్స్ ఎక్కువ అని కార్పొరేటర్లు మండిపడ్డారు. అదేవిధంగా కార్పొరేటర్లను అధికారులు పట్టించుకోవడం లేదంటూ బీజేపీ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు కార్పొరేటర్లను కుక్కల కన్నా హీనంగా చూస్తున్నారన్నారని, కనీసం అధికారులు తమ ఫోన్లు కూడా ఎత్తడం లేదని కార్పొరేటర్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు తాము ఏమి సమాధానం చెప్పాలని కార్పొరేటర్లు ప్రశ్నించారు. కాగా మధ్యాహ్నం లంచ్ తరువాత 2024 -25 ఆర్థిక సంవత్సరానికి రూ.8437 కోట్ల జీహెచ్ఎంసీ బడ్జెట్‌ను మేయర్ ప్రవేశపెట్టారు. రూ.7937 కోట్ల సాధారణ బడ్జెట్, రూ.500 కోట్ల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం బడ్జెట్‌ను మేయర్ ప్రవేశపెట్టారు.



## రహదారి కబ్జాపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

### సబితా రెడ్డిని కలిసిన నందీహిల్స్ వాసులు



**బాలాపూర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నందీహిల్స్ రోడ్ నంబర్ 20 ఫీట్ల రోడ్ ఆక్రమణకు గురైందని నందీ హిల్స్ ఫేస్ 2 అధ్యక్షులు గిరమోని సిద్దప్ప, సెక్రటరీ యాదగిరి రెడ్డిల ఆధ్వర్యంలో క్యాంప్ ఆఫీసులో ఏమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలసి ఫిర్యాదు చేశారు. జీహెచ్ఎంఎస్, నందిహిల్స్ బార్డర్‌లలో ఉన్న 20ఫీట్ రోడ్ పూర్తిగా అక్రమణకు గురైందని అన్నారు. ఆక్రమణలతో ప్రస్తుతం కొన్ని చోట్ల 6ఫీట్స్ రోడ్ అయ్యిందని, ఈ ఆక్రమణలపై పలుమార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు ఉదాదీనంగా వ్యవరించారని ఆవేదన వ్యక్తంచేశారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ చేసి మాట్లాడారని తెలిపారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు కాలనీలో పర్యవేక్షించి రోడ్ అక్రమణలను తొలగించి 20 ఫీట్ రోడ్డును కాపాడలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ అవినీతిపై విచారణ


లంచాలు తీసుకుంటారు...
ఫిర్యాదుల పేరుతో కూల్చేస్తారు

నిఘా ఎఫెక్ట్..

**నల్లకుంట, ఫిబ్రవరి 20(నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి సర్కిల్ -16 టౌన్ ప్లానింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సెక్షన్ ఆఫీసర్లు, సిబ్బంది అవినీతిపై ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించినట్లు తెలిసింది. లంచాలు తీసుకుంటారు... ఫిర్యాదుల పేరుతో కూల్చివేస్తారు.. అనే శీర్షికతో నిఘా దినపత్రికలో వార్త కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి బాగోతంపై క్షేత్ర స్థాయిలో విచారణకు ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ స్థాయిలో అధికారి క్షేత్రస్థాయిలో విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా సెక్షన్ ఆఫీసర్లకు, సిబ్బందికి లంచాలు ఇచ్చిన భవన యజమానులను డీసీ కలిసి వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం.

## పంచాయతీ కార్యదర్శి రిమాండ్

### ఫోర్జరీ సంతకాలతో ఇంటి నెంబర్ జారీ చేసిన కార్యదర్శి

**గంభీరావుపేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీలో 2023-23 సంవత్సరంలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి మజీద్ (41) అనే వ్యక్తి డబ్బులకు ఆశపడి ప్రభుత్వ ఉద్యోగి ఉండి నేరపూరితంగా మోసం చేయాలని ఉద్దేశంతో రికార్డులు ఫోర్జరీ చేసి ఇంటి నెంబర్4-1-100కి అదనంగా ఇంటి నెంబర్ ఇచ్చినందున లేని నంబర్ సృష్టించి రికార్డులు తారుమారు చేసినందుకు కేసు విచారణలో భాగంగా పంచాయతీ కార్యదర్శి సయ్యద్ మజీద్‌ను రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

# మిషన్ భగీరథ అవినీతిమయం

- ఒక్కచోట లీకైతే 10 గ్రామాలకు నీరు బంద్
- మిషన్ భగీరథకు ప్రత్యామ్నాయం చూడాలి
- రంగారెడ్డి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం



**షాద్ నగర్, ఫిబ్రవరి 20(నిఘా న్యూస్):** మిషన్ భగీరథ నిబంధనలు సడలించాల్సిన పరిస్థితి ఉందని, స్థానిక సంస్థల్లో మిషన్ భగీరథ వల్ల అనేక సమస్యలు ఏర్పడుతున్నాయని ప్రత్యామ్నాయ చర్యల కోసం ఎలాంటి అవకాశం లేకుండా గత ప్రభుత్వం చేసిందని వెంటనే వీటిని సడలించి స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య నివారణకు చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే శంకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ తీగల అనితారెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ఒక డోల్లగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. అస్తమానం లీకేజీలు రిపేర్లు మరమ్మత్తులు ఇవే ఉంటాయని అన్నారు. ఒకచోట రిపేరు ఏర్పడితే 10 గ్రామాలకు నీటి సరఫరా ఆగిపోతుందని ఇదేమి మిషన్ భగీరథ అని అధికారులను ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఎన్నో ప్రగల్భాలు పలికిందని మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు సరిపోయినన్ని నీళ్లు సరఫరా చేస్తామని చెప్పి ఈరోజు గ్రామాల్లో పరిస్థితి చూస్తే వాస్తవాలు అర్థం అవుతాయని విమర్శించారు. కొత్తూరు మున్సిపాలిటీకి చాలాకాలంగా మిషన్ భగీరథ నీరు అందడం లేదని అసలు వీటి నిర్వహణ పద్ధతులు సక్రమంగా ఎలా నిర్వహిస్తారో ఎవరికీ అర్థం కాలేదని నిలదీశారు. మిషన్ భగీరథ ద్వారా సమస్యలు పరిష్కారం కాకపోతే స్థానిక సంస్థల్లో స్వతహాగా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు ఉండాలని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. నీటి ఎద్దడి నివారణకు బోర్లు వేసుకోవాలన్నా, పైప్ లైన్లు వేసుకోవాలన్నా అనేక నిబంధనలు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం మిషన్ భగీరథ పైనే ఆధారపడితే సరిగ్గా నీళ్ళు అందే అవకాశాలు ఉండవని పేర్కొన్నారు. మిషన్ భగీరథ వ్యవహారాల్లో అధికారులు ప్రత్యామ్నాయ ఆదేశాలతో పాటు చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, అయితె ప్రస్తుతం మిషన్ భగీరథ పై ప్రజలు ఆధారపడ్డారని ఈ పథకం వల్ల సమస్యలు ఏర్పడుతుండడంతో ప్రత్యామ్నాయ చర్యల కోసం అధికారులు ముందుకు రావాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు.

## అబద్దాల కాంగ్రెస్ కు...

# పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి



- ఒక్క ఫోన్ కాల్ తో
- గంట సేపట్లో మీ ముందు ఉంటాం
- కార్యకర్తల్లో ధైర్యం నింపిన హరీష్ రావు
- బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

**షాద్ నగర్, ఫిబ్రవరి 20(నిఘా న్యూస్):** కార్యకర్తలు కష్టపడాలి.భవిష్యత్తు మనదే ఇది నిజం అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఏర్పాటుచేసిన నియోజకవర్గం టిఆర్ఎస్ కార్యకర్తల సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే హరీష్ రావు స్థానిక మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ నియోజకవర్గ నలుమూలల నుండి బీఆర్ఎస్ అన్ని విభాగాల శ్రేణులు హాజరయ్యారు. ఈ సంధర్భంగా తెలంగాణ కోసం సిరిపురం యాదయ్య ప్రాణాలు త్యాగం చేసిన రోజున ఇక్కడికి రావడంతో ఆతని త్యాగం గురించీ స్మరించుకున్నారు. ఎంతో మంది ఉద్యమకారుల పోరాట ఫలతం నేటి తెలంగాణ అనీ వారికి జోహార్లు అర్పించారు. తెలంగాణ అమరవీరులకు ఒక్క నాడు పువ్వు పెట్టని వ్యక్తి, ఒక్కనాడు జై తెలంగాణ అనని వ్యక్తి సీఎం అయ్యాడు. ఉద్యమ కారులపైకి తుపాకి పట్టుకొని వెళ్లిన వ్యక్తి సీఎం అయ్యాడని పేర్కోన్నారు. షాద్ నగర్ ఉద్యమంలో ఎంతో క్రియాశీలకంగా పాల్గొందని బిఆర్ఎస్ పార్టీకి కూడా అండగా ఉందని గుర్తు చేశారు. మొన్న ఏడు వేల ఓట్లతో ఓడిపోయాం. కాంగ్రెస్ మోసపూరిత వాగ్ధానాలు నమ్మి ప్రజలు ఓటు వేశారని తెలిపారు. గెలుపు ఓటములు ఉంటాయనీ అధికారం, ప్రతిపక్షం ఏది అయినా మనం ప్రజల పక్షం ఉందామని ధైర్యం నూరి పోశారు. వారి వెంట పడి హామీలు అమలు చేసేదాకా వదిలిపెట్టం కార్యకర్తలకు ఇబ్బంది ఉంటే ఒక్క ఫోన్ కొట్టండి గంటలో ఉంటం, ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఢిల్లీని కదిలించి తెలంగాణ తెచ్చినం. ఏనాడు జై తెలంగాణ అనని వారు కాంగ్రెస్ పార్టీ, మార్పు అని ఎన్ని మాటలు చెప్పారు. ప్రజలు ఇప్పటికే గమనిస్తున్నారని ఇది కేవలం స్పీడ్ బ్రేకర్ మాత్రమే అన్నారు. 18 ఏళ్లు నిండిన మహిళలు కోటి 50 లక్షల మంది ఉన్నారు. వారికి నెలకు 2500 ఇవ్వడం లేదు. బడ్జెట్ లో నిధులు పెట్టలేదు. గ్యారెంటీలు నమ్మాలని బాండ్ పేపర్లు రాసిచ్చారు. కానీ మోసం చేస్తున్నదని ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఉద్యోగాల విషయంలో సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్నట్లు ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఒక్క పోస్ట్ నింపలేదు. అవి బిఆర్ఎస్ పాలనవే. హామీల గురించి అడిగితే అసెంబ్లీలో తప్పుడు శ్వేత పత్రాలతో డైవర్ట్ చేసే ప్రయత్నం చేశారనీ, వాస్తవాలు బయట పెడితే, తిట్టడం మొదలు పెట్టారు. అబద్ధాలు తప్ప నిబద్దత లేనిది కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పనివి కూడా మేము చేశాం, వాళ్ళు చెప్పినవి కూడా చేయడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో గెలిచే పరిస్థితి లేదు. బి ఆర్ ఎస్ ఎంపీలు ఉంటేనే మన సమస్యల గురించి పోరాటం చేస్తారు. మహబూబ్ నగర్ ఎంపి స్థానం బిఆర్ఎస్ గెలవాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు రాజా వరప్రసాద్, రాజ్యలక్ష్మి తదితరులు తమ అభిప్రాయాలు తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com